

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 241 | సోమవారం 07 - 09 -2026 | పేజీలు : 12 | వెల-3

## టీడీపీ నేత వసంత్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేశ్



## మధ్యప్రదేశ్‌లో కల్తీ మద్యం కల్లోలం..

మధ్యప్రదేశ్ సాగర్ జిల్లాలో కల్తీ మద్యం కలకలం
విషపూరిత మద్యం తాగి 12 మంది మృతి..
10 మందికి పైగా అస్వస్థత
ఘటనపై సీఎం మోహన్ యాదవ్ సీరియస్..
ఉన్నతస్థాయి విచారణకు ఆదేశం
నకిలీ మద్యం అమ్మకాలపై ముందే ఫిర్యాదులున్నా పట్టించుకోలేదని ఆరోపణలు
పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు,
ఆరు మద్యం దుకాణాలకు సీల్



2లో

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా.. వాళ్లంతా బయటకొచ్చారు

'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో
విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ
గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను
విద్యార్థులకు వివరించిన ప్రధాని
2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ



2లో

## ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.

ఢిల్లీలోని సత్య నికేతన్‌లో ఘోర ప్రమాదం
ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా,
ఆరుగురిని కాపాడిన సహాయక బృందాలు
మరమ్మతు పనులు చేస్తుండగా పాత
భవనం కూలిపోయినట్లు వెల్లడి
ప్రభుత్వ నిర్లక్ష్యంపై విపక్షాలు ఆగ్రహం,
ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్
శిథిలాల కింద పలువురు విద్యార్థులు
చిక్కుకున్నట్లు అనుమానాలు



2లో

# స్థానిక సమరానికి పవన్ కల్యాణ్ వ్యూహం..



స్థానిక సంస్థల ఎన్నికల కోసం జనసేన సమన్వయ కమిటీలు
పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన నియామకాలు
నేతలు, జనసైనికులను ఎన్నికలకు సిద్ధం చేయడమే లక్ష్యం
సెప్టెంబర్ 9న మంగళగిరిలో కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం

2లో

స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ సమాయత్తమవుతోంది. ఈ ఎన్నికల నిర్వహణ కోసం పార్టీ సమన్వయ కమిటీలను నియమించింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు జనసేన కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది. స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను, జనసైనికులను, వీరమహిళలను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ కమిటీలను ఏర్పాటు చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన ఈ కమిటీల నియామకం జరిగింది. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక కోఆర్డినేటర్, ముగ్గురు సమన్వయ కమిటీ సభ్యులు ఉంటారు. వీరితో పాటు, ఆ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక సహాయకుడిని కూడా ఎంపిక చేశారు.

# ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్.. పీవీ మోహన్‌కు బాధ్యతలు

ప్రస్తుత ఇన్‌ఛార్జ్ మాణికం ఠాగూర్‌పై వేటు
ఏపీకి చెందిన సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
పంజాబ్‌కు సచిన్ పైలట్, అస్సాంకు భూపేష్ భగేల్ ఇన్‌ఛార్జ్‌లు
నియామకాలను ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

2లో

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పార్టీలో పలు కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా కర్ణాటకకు చెందిన ఎమ్మెల్సీ పీవీ మోహన్‌ను నియమించింది



## పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ.. ఉప్పాడ తీర రక్షణకు కీలక చర్యలు



## మంత్రివర్గంలోకి మహేశ్ గౌడ్.. కొత్త పీసీసీ చీఫ్ ఎవరు?

ఈ నెలాఖరులోగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధం
మంత్రివర్గంలోకి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ చేరిక దాదాపు ఖాయం
కొత్త పీసీసీ చీఫ్ రేసులో పొన్నం ప్రభాకర్, బలరాం నాయక్ పేర్లు
మంత్రి పదవుల కోసం పలువురు సీనియర్ నేతల గట్టి ప్రయత్నాలు
అసెంబ్లీ సమావేశాల తర్వాత ఢిల్లీలో అధిష్ఠానం తుది నిర్ణయం

2లో



తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెలాఖరులోగా కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించి, ఖాళీగా ఉన్న మూడు బెర్తులను భర్తీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు

## ఏపీలో 28 జడ్పీలు..

### పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వ ఉత్తర్వులు

రాష్ట్రంలో 13 నుంచి 28కి పెరిగిన జిల్లా పరిషత్‌లు
కొత్త జడ్పీల పరిధిలోకి 660 మండల పరిషత్‌లు
అదనంగా 15 సీఈఓ, 15 డిప్యూటీ సీఈఓ పోస్టుల ఏర్పాటు
సెప్టెంబర్ 24 తర్వాత అమల్లోకి రానున్న పునర్వ్యవస్థీకరణ

2లో



రాష్ట్రంలో జిల్లా ప్రజాపరిషత్‌ల (జడ్పీపీ) పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 13 జడ్పీల స్థానంలో కొత్తగా 28 జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# రాజమండ్రిలో కుండపోత వర్షం

రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం
ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వాన
లోతట్టు ప్రాంతాలు, ప్రధాన రహదారులు జలమయం
డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు

2లో



రాజమండ్రిలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి నగరంలోని ప్రధాన రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.ఆదివారం సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణం మారిపోయి భారీ వర్షం ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో వర్షపు నీరు రోడ్లపైనే భారీగా నిలిచిపోయింది. దీంతో రోడ్లు చెరువులను తలపించాయి. ఫలితంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు

# అమరావతికి రాచబాట!

2లో

రాజధానిని ఎన్‌హెచ్-16తో కలిపే తొలి రహదారి
ఆకర్షణీయంగా, అద్భుతంగా 'ఈ-13' రోడ్డు నిర్మాణం
యర్రబాలెం నుంచి మొదలయ్యే రెండో భాగం కీలకం
మంగళగిరి ఎయిమ్స్‌కు సమీపంలో భారీ ఆర్వోబీ
రెండు కొండలను తొలుస్తూ ఘాట్ రోడ్డు పనులు
కొండలను కలుపుతూ పెద్ద ఎలివేటెడ్ కారిడార్
పైలింగ్ పనులు పూర్తై, ఊపందుకున్న పిల్లర్ల నిర్మాణం
డీజీపీ కార్యాలయం వద్ద ప్రత్యేకంగా ట్రంపెట్
ఎన్‌హెచ్‌పై రెండు ఫ్లైఓవర్లు, సర్వీస్ రోడ్లు, అండర్‌పాస్‌లు
రూ.900 కోట్లతో నిర్మితమవుతున్న భారీ రహదారి



రాజధాని అమరావతిని ఎన్‌హెచ్-16తో అనుసంధానించే తొలి రోడ్డుగా ఈ-13 ఎక్స్‌టెన్షన్ రోడ్డు నిలవనుంది. జాతీయ రహదారిని అమరావతితో కలిపేలా రెండు 'ఈ' సిరీస్ రోడ్లను అమరావతి మాస్టర్ ప్లాన్‌లో రూపొందించారు. వీటిలో సీడ్ యాక్సిస్ రోడ్డు ఫేజ్-3 పనులు ప్రారంభమైతే తప్ప.. అది ఎన్‌హెచ్-16తో కలిసే వీలు లేదు. అయితే ఈ-13 రోడ్డు పనులు ఇప్పటికే మొదలై చాలా వరకూ ముందుకెళ్లాయి. ఇది పూర్తయితే ఎన్‌హెచ్-16ను కలిపే తొలి అమరావతి రహదారిగా ఈ-13 నిలవనుంది. రాజధాని కోసం నిర్మించే ట్రంకు రోడ్లలో అత్యంత సంక్లిష్టమైన జాబితాలో

## అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..

భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

2లో



నంది పత్రిక

సోమవారం 07 - 09 -2026

## స్థానిక సమరానికి పవన్ కల్యాణ్ వ్యూహం..

ఈ కమిటీలు తమ పరిధిలోని పార్లమెంట్ నియోజకవర్గాల్లో సమన్వయ బాధ్యతలు నిర్వర్తిస్తాయి. పార్టీ విధానాలకు అనుగుణంగా, పొత్తులోని మిత్రపక్షాలతో కలిసి పనిచేసేలా చూడటం వీరి ప్రధాన విధి. ఈ కమిటీల సభ్యులందరికీ ఈ నెల 9వ తేదీన మంగళగిరిలో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలపై కమిటీ సభ్యులకు పార్టీ అధినాయకత్వం దిశానిర్దేశం చేయనుంది.

## ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్.. పీవీ మోహన్‌కు బాధ్యతలు

ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న తమిళనాడు ఎంపీ మాణికం ఠాగూర్‌ను తప్పించి, ఆయన స్థానంలో మోహన్‌కు బాధ్యతలు అప్పగించింది.ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ఈ నియామకాలకు సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్న పీవీ మోహన్, గతంలో కేరళ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేశారు. తాజా మార్పులతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు కూడా కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ నేత సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదేవిధంగా, రాజస్థాన్ సీనియర్ నేత సచిన్ పైలట్‌కు పంజాబ్ ఇన్‌ఛార్జ్‌గా, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్‌కు అస్సాం ఇన్‌ఛార్జ్‌గా, రాజ్యసభ సభ్యుడు రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలాకు గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు కేటాయించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది.

## రాజమండ్రిలో కుండపోత..

పడ్డారు. ముఖ్యంగా దానవాయిపేట, ఆవారోడ్డు, ప్రకాశ్ నగర్ సహా పలు ప్రధాన కూడళ్లలో నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సాయంత్రం పనుల మీద బయటకు వెళ్లినవారు, ఇళ్లకు తిరిగి వెళ్లేవారు అకస్మాత్తుగా కురిసిన వర్షంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రతిసారీ చిన్నపాటి వర్షానికే నగరం ఇలా జలదిగ్బంధంలో చిక్కుకోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ వైఫల్యం కారణంగానే ఈ దుస్థితి తలెత్తుతోందని వారు ఆరోపిస్తున్నారు.

## మంత్రివర్గంలోకి మహేశ్ గౌడ్.. కొత్త పీసీసీ చీఫ్ ఎవరు?

విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ విస్తరణలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. మహేశ్ గౌడ్ రెండేళ్ల పీసీసీ అధ్యక్ష పదవీకాలం ఈ నెల 15తో ముగియనుండటంతో, ఆయనను కేబినెట్‌లోకి తీసుకుని పార్టీకి కొత్త అధ్యక్షుడిని నియమించాలని అధిష్ఠానం యోచిస్తోంది. కొత్త పీసీసీ చీఫ్ రేసులో మంత్రి పొన్నం ప్రభాకర్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు, మంత్రి పదవుల కోసం పలువురు సీనియర్ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశాలున్నాయని చర్చ నడుస్తోంది. సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి, మహిళా కోటాలో నలమాద పద్మావతీ రెడ్డి కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బహిరంగంగానే కోరుతున్నారు. అయితే ఆయన సోదరుడు వెంకటరెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటంతో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న ఆసక్తి నెలకొంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ అధిష్ఠానం తుది విడత చర్చలు జరపనుంది. ఆయన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది జాబితాను ఖరారు చేయనుంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహేశ్ గౌడ్‌లను కూడా ఢిల్లీకి పిలిపించి మాట్లాడనున్నట్లు తెలుస్తోంది.

## నాణ్యత ప్రమాణాలతో కూడిన అభివృద్ధి

### నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలో చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులోపు పనులను పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. ఆదివారం ఆయన 23, 24 వార్డుల పరిధిలో ఉన్న సుద్దవాగు రక్షణ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో వర్షాలు కురిసిన ప్రతిసారి నీటి ప్రవాహం కారణంగా శ్రీరామ్‌నగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లోని సుద్దవాగు పరిసరాల్లో వరద పరిస్థితులు ఏర్పడి నీరు ఇళ్లలోకి చేరుతుండేదని అన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రూ.2.50 కోట్ల వ్యయంతో 250 మీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌ఈ రమణమూర్తి, కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ.. ఉప్పాడ తీర రక్షణకు కీలక చర్యలు

పిఠాపురం నియోజక వర్గంలోని ఉప్పాడ తీర ప్రాంతవాసుల దశాబ్దాల కల సాకారం దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ూా ఐవజూబ్ఎ జవీ ్రాఖుఖుఅ ఖుశ్రీ్ఖుఅ) ప్రత్యేక చొరవతో తీర ప్రాంత రక్షణ గోడ నిర్మాణం దిశగా కీలక అడుగులు ప్రారంభమయ్యాయి. రక్షణ గోడ నిర్మాణానికి సాంకేతిక సహకారం అందించేందుకు ఒప్పందం చేసుకున్న ఐఐటీ- మద్రాస్ ఈ పనిని ప్రారంభించింది. రూ.323 కోట్ల నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఫండ్‌తో నిర్మితమవుతున్న ఈ రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి డిజైన్, డీపీఆర్ రూపకల్పన కోసం ఐదుగురు సభ్యులతో కూడిన ఐఐటీ మద్రాస్ ప్రతినిధి బృందం అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానంతో సముద్ర గర్భంలోనూ, తీర ప్రాంతం వెంబడి సర్వే చేపట్టింది. ఈ మేరకు ఎక్స్ (ఞ) వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. తీర ప్రాంత ఇంజినీరింగ్, సముద్ర పరిశోధనల్లో విశేష అనుభవం కలిగిన ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం గత వారం రోజులుగా ఉప్పాడ తీర ప్రాంతంలో క్షేత్రస్థాయి సర్వేలు చేపట్టింది. అధునాతన డ్రోన్లతోపాటు బీచ్ ప్రొఫైలింగ్, తీర ప్రాంతాల మ్యాపింగ్ కోసం ట్రింబుల్ ఆర్ -980 జీఎన్ఎస్ఎస్ ఆర్‌టీకే సాంకేతికతను వినియోగిస్తున్నారు. తీర ప్రాంత భౌగోళిక పరిస్థితులు, సముద్ర అలల ప్రభావం, తీర కోత తీవ్రత, భూభాగ మార్పులు, సముద్ర ప్రవాహాల దిశలు వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తున్నారు.

## టీడీపీ నేత వసంత్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి నారా లోకేశ్

రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ చిత్తూరు జిల్లాలో పర్యటించారు. ఇటీవల కన్నుమూసిన టీడీపీ సీనియర్ నేత చెరుకూరి వసంత్ కుమార్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. గంగాధర నెల్లూరు మండలం పెద్దకాల్వ గ్రామంలోని వసంత్ కుమార్ నివాసానికి వెళ్లిన లోకేశ్, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# అమరావతికి రాచబాట!

ఈ-13 ఎక్స్‌టెన్షన్ రోడ్డు ఒకటి. ప్రధానంగా మంగళగిరి-తాడేపల్లి, ఎయిమ్స్, ఎన్‌హెచ్-16లను అనుసంధానించే ఈ రోడ్డు రెండు కొండల మీదుగా నిర్మాణం అవుతోంది. దీని నిర్మాణంలో ఆర్వోబీ, ఎలివేటెడ్ కారిడార్ వంటి కూడా ఉన్నాయి. దీని నిర్మాణం పూర్తయితే ఈ రోడ్డు ఎంతో ఆకర్షణీయంగా, ఇంజనీరింగ్ అద్భుతంగా నిలవనుంది.

**రెండు దశల్లో నిర్మాణం** ఈ-13 రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తున్నారు. 10.45 కిలోమీటర్లు ఉండే ఈ రోడ్డు తొలిభాగం నెక్కల్లు, అనంతవరం నుంచి యర్రబాలెం వరకూ ఉంటుంది. 7.3 కి.మీ. పొడవు ఉన్న ఈ రోడ్డును ఈ-13 రోడ్డుగా పరిగణిస్తారు. దీని నిర్మాణం కోసం రూ.208 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణంలో రెండో భాగం చాలా కీలకం. ఈ భాగంలో రోడ్డు పొడవు 3.43 కి.మీ. మాత్రమే ఉన్నా.. ఖర్చు మాత్రం రూ.400 కోట్లకు పైగా ఉంటోంది. అదేకాకుండా కేంద్ర ప్రభుత్వం రూ.274 కోట్ల అంచనాలతో ఆర్వోబీని కూడా నిర్మిస్తోంది. యర్రబాలెంలోని పోతరాయ చెరువు నుంచి ఈ రెండో భాగం మొదలవుతోంది. దీన్ని ఈ-13 ఎక్స్‌టెన్షన్ రోడ్డుగా అధికారులు చెబుతున్నారు. యర్రబాలెం నుంచి డాన్‌బాస్కో స్కూలు, విజయవాడ-గుంటూరు రైల్వేట్రాక్ మీదుగా డోలాస్ నగర్ కొండలు, ఎయిమ్స్, డీజీపీ కార్యాలయం మీదుగా ఎన్‌హెచ్-16 వరకూ దీన్ని నిర్మిస్తున్నారు.

**రెండు కొండలను తొలచి.** ఈ-13 ఎక్స్‌టెన్షన్ రోడ్డు నిర్మాణంలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. 60 మీటర్ల వెడల్పుతో 6 లేన్లుగా నిర్మించే ఈ రోడ్డులో యర్రబాలెంలోని డాన్‌బాస్కో స్కూలు వద్ద ఆర్వోబీ నిర్మిస్తున్నారు. ఇది నేరుగా ఎయిమ్స్ వెనుకభాగాన ఉన్న కొండ మీద ల్యాండ్ అవుతుంది. అక్కడి నుంచి కొండను తొలచి ఆరు లేన్ల రోడ్డు వేస్తున్నారు. ఇప్పటికే కొండను తొలచే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అక్కడి నుంచి ఎయిమ్స్ వెనుకభాగాన్ని ఆనుకుని మరో కొండ మీదకు రోడ్డు వెళ్తుంది. ఇక్కడ రెండు కొండలను కలుపుతూ భారీ పిల్లర్లతో పెద్ద ఎలివేటెడ్ కారిడార్ (భారీ వంతెనతో) రోడ్డు వేస్తారు. అక్కడి నుంచి డీజీపీ కార్యాలయం వరకు రోడ్డు వస్తుంది. అక్కడ జాతీయ రహదారితో ఎక్స్‌టెన్షన్ రోడ్డు కలుస్తుంది.

**ఆర్వోబీకి తొలగిన అడ్డంకులు** ఈ-13 రోడ్డు నిర్మాణంలో ఆర్వోబీ కీలకం. దీనికి కేంద్రం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించింది. 609 మీటర్ల పొడవు ఉండే ఈ ఆర్వోబీ నిర్మాణంలో 250 మీటర్ల మేర ఎయిమ్స్‌కు చెందిన భూమిలో నిర్మించాల్సి వస్తోంది. అందుకు 3.34 ఎకరాల భూమి అవసరం. దీంతో ఎయిమ్స్ యాజమాన్యంతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతూ వచ్చింది. కేంద్ర స్థాయిలో కూడా పరిస్థితిని తెలియజేయడంతో.. కిందటి నెల సమస్య పరిష్కారమైంది. దీంతో ఆర్వోబీ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి.

## అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం**

**కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు**

**సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి**

**అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం**

**ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది. ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు. "ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం" అని హరీశ్ రావు తెలిపారు. అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్ రావు తిప్పికొట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతి రెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ.. 'ఆరు గ్యారెంటీలు', రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పాలన చేతగాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే.. కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

## వినాయక నిమజ్జనానికి నీటి కొరత పేరుతో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలను ఖండించిన వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి

**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు , కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్వీ మోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కర్నూలులో వినాయక నిమజ్జనానికి నీటి కొరత పేరుతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై తీవ్రంగా ప్రశ్నించారు.కర్నూలులో వర్షాలు లేవు.. నీళ్లు లేవు.. వినాయక నిమజ్జనానికి నీళ్లు ఇవ్వలేము" అని మంత్రివర్యులు, కర్నూలు నియోజకవర్గ శాసనసభ్యులు చెబుతున్న నేపథ్యంలో ప్రజల సందేహాలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు వినాయక చవితికి ఇంకా వారం రోజుల సమయం ఉండగానే నీళ్లు లేవని చెబుతున్న ప్రభుత్వం.. వినాయక విగ్రహాల కోసం ఇప్పటికే అడ్వాన్సులు చెల్లించిన భక్తులు, నిర్వాహకులకు ఆ డబ్బులు తిరిగి ఇప్పిస్తారా? అని ప్రశ్నించారు. వినాయక చవితి పండుగను ప్రభుత్వం కామెడీగా చూస్తుందా? హిందువుల మనోభావాలతో ఆటలాడటం సరికాదని అన్నారు.పండుగను ఎలా నిర్వహించకూడదనే ఆలోచన కాకుండా, కేసీ కెనాల్‌కు నీటిని తీసుకురావడానికి ఉన్న మార్గాలను అన్వేషించాలి అని సూచించారు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రజల విశ్వాసాలు, పండుగల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలి అని కోరారు. ప్రజల మనోభావాలను గౌరవించాలి.. నీటి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు.



## మధ్యప్రదేశ్‌లో కల్తీ మద్యం కల్లోలం..

మధ్యప్రదేశ్‌లోని సాగర్ జిల్లాలో కల్తీ మద్యం పెను విషాదాన్ని నింపింది. అనుమానాస్పద విషపూరిత మద్యం సేవించి 12 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 10 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపడంతో ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించింది. ప్రభావిత గ్రామాల్లో వైద్య పరీక్షలు ప్రారంభించి, ముందుజాగ్రత్త చర్యగా పలు మద్యం దుకాణాలను సీల్ చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. "సంబంధిత మంత్రి, అధికారులను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని ఆదేశించాను. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపిస్తాం. ఇలాంటి వాటిని మా ప్రభుత్వం ఎంతమాత్రం సహించదు" అని ఆయన మీడియాకు తెలిపారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు** ఈ మరణాల నేపథ్యంలో జిల్లాలో అక్రమ, నకిలీ మద్యం అమ్మకాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "బాంబే విస్కీ" పేరుతో ఓ నకిలీ బ్రాండ్‌ను విక్రయిస్తున్నారని, దీనిపై ఓ మద్యం కాంట్రాక్టర్ ఇటీవలే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని స్థానిక కథనాలు పేర్కొంటున్నాయి. నాలుగు రోజుల క్రితం లైసెన్స్ పొందిన మద్యం కాంట్రాక్టర్లు సైతం ఎక్సైజ్ అధికారులతో జరిగిన సమావేశంలో నకిలీ మద్యం అమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మిథైల్ ఆల్కహాల్‌గా అనుమానం** కల్తీ మద్యం సేవించి అస్వస్థతకు గురైన వారిలో తీవ్రమైన లక్షణాలు కనిపిస్తున్నాయని వైద్యులు తెలిపారు. శరీరం నీలంగా మారడం (సైనోసిస్), కండరాలు బిగుసుకుపోవడం వంటివి గమనించినట్లు చెప్పారు. ఇది మిథైల్ ఆల్కహాల్ పాయిజనింగ్ కావచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నట్లు చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ దేవేష్ పటేరియా తెలిపారు. "ప్రస్తుతం 9-10 మంది మరణించినట్లు మాకు సమాచారం ఉంది. మా వైద్య బృందాలు మూడు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేస్తున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత 24 నుంచి 48 గంటల్లో మద్యం సేవించి వాంతులు, తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి రావాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నౌరా, ఘుగ్రు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు స్క్రీనింగ్ నిర్వహిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు ఆ ప్రాంతంలోని ఆరు మద్యం దుకాణాలను సీల్ చేసి, అనుమానాస్పద మద్యం నమూనాలను పరీక్షల కోసం సేకరించారు. అసలు ఈ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు, పరిపాలన యంత్రాంగం దర్యాప్తు కొనసాగిస్తున్నాయి. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు అందిన తర్వాతే మరణాలకు కచ్చితమైన కారణాలు తెలుస్తాయని అధికారులు వెల్లడించారు.

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా.. వాళ్లంతా బయటకొచ్చారు:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు. గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. "అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు" అని గుర్తుచేశారు.అదేవిధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. "2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది" అని ఆయన పేర్కొన్నారు.తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. "మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్-19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి 'ఇక భారత్ నిలబడదు' అని అన్నారు. నన్ను నా అతిపెద్ద ఆరాధకులు (విమర్శకులు) అయితే 'ఇప్పుడు మోదీ చిక్కుకున్నాడు, పడిపోయాడు, ఇక అతన్ని అణిచివేస్తారు' అని సంతోషించారు. కానీ, నా దేశ ప్రజల ఆశీర్వాదాలకు ఎంత శక్తి ఉందంటే, భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ప్రతి కోరిక నెరవేరడం లేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మోదీ ఎస్ఆర్‌సీసీని సందర్శించారు. అప్పుడు విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ప్రధాని హోదాలో అదే వేదికపై నుంచి ప్రసంగించడం గమనార్హం.

## ఢిల్లీలో కుప్పకూలిన ఐదంతస్తుల భవనం.

దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సౌత్ ఢిల్లీలోని సత్య నికేతన్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఒకరు మృతి చెందగా, ఇప్పటివరకు ఆరుగురిని సహాయక బృందాలు సురక్షితంగా వెలికితీశాయి. శిథిలాల కింద మరికొంతమంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. బేస్‌మెంట్‌తో కలిపి మొత్తం ఐదు అంతస్తులున్న ఈ భవనాన్ని పేయింగ్ గెస్ట్ (పీజీ) వసతి గృహంగా ఉపయోగిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బేస్‌మెంట్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నాయి. శిథిలాల కింద నుంచి వెలికితీసిన ఒక వ్యక్తిని ఎయిమ్స్ ట్రామా సెంటర్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా మాట్లాడుతూ, ఇది రాజకీయ విమర్శలు చేసే సమయం కానప్పటికీ, జవాబుదారీతనం ఎక్కడ అని ప్రశ్నించారు. "ఈ ప్రాంతంలో పీజీలు ఏ పరిస్థితుల్లో నడుస్తున్నాయో అందరికీ తెలుసు. వాటికి లేఅవుట్ ప్లాన్లను ఎవరు మంజూరు చేస్తున్నారు? అగ్నిమాపక భద్రతను ఎవరు ధ్రువీకరిస్తున్నారు? మున్సిపల్ కార్పొరేషన్, ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేల పాత్ర ఏమిటి? ఎవరో ఒకరు బాధ్యత వహించాలి" అని ఆయన నిలదీశారు. విద్యార్థులే శిథిలాల నుంచి ముగ్గురిని బయటకు లాగారని, ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆప్ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ ఘటనను అత్యంత విషాదకరమని అభివర్ణించారు. "ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఢిల్లీలో ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ప్రభుత్వం ఇకనైనా నిద్రమత్తు వీడి పౌరుల భద్రతకు చర్యలు తీసుకోవాలి" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత, మాజీ సీఎం అతిషి కూడా ఈ ఘటనపై ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ చేశారు. నిర్లక్ష్యానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కావని ఆమె పేర్కొన్నారు. సమీపంలోనే ప్రచారం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్, తాము ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురిని కాపాడామని తెలిపారు. ప్రమాద స్థలంలో విద్యార్థులకు చెందిన పుస్తకాలు కనిపించాయని, ప్రభుత్వ వైఫల్యమే ఈ దుర్ఘటనకు కారణమని ఆరోపించారు. ప్రమాదం జరిగిన భవనం పక్కనే ఉన్న పీజీలో నివసించే ఓ విద్యార్థి మాట్లాడుతూ, "భోజనం చేశాక ఒక్కసారిగా భూకంపం వచ్చినట్లు భవనం కంపించింది.

# పిజిఆర్ఎస్ సేవలపై పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి



**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 6: నంది పత్రిక** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా మరింత పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన సేవలను అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతర అభిప్రాయ సేకరణ చేసి ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను కోరుతుందన్నారు. పిజిఆర్ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. జిల్లా, మండల స్థాయి పిజిఆర్ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ. ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పిజిఆర్ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయ వచ్చన్నారు. . ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని కలెక్టర్ సూచించారు. క్యూ.ఆర్ కోడ్ ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ కు చేరుతుందని అన్నారు. ఆర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు..




# నంద్యాల పార్లమెంట్ కమిటీ సభ్యుడిగా జనసేన నాయకులు భాస్కర్



**బేతంచెర్ల సెప్టెంబర్ 6 ( నంది పత్రిక ).** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు స్థాయిలలో కమిటీలు ప్రకటించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ప్రతి నియోజకవర్గము నుండి ఒక సభ్యుడిని అలాగే పార్లమెంట్ స్థాయిలో ముగ్గురు కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులను అలాగే పార్లమెంట్ కోఆర్డినేటర్ గా ఒకరిని నియమించడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల పార్లమెంట్ బనగానపల్లె నియోజకవర్గం నుండి స్థానిక జనసేన పార్టీ నాయకులు బోయ భాస్కర్ ని కమిటీ సభ్యులుగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏర్పాటు చేయబడిన కమిటీలో స్థానం కల్పించినందుకు జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నానని నాపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పూర్తి నిర్వహిస్తూ కూటమి పార్టీ నాయకులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ గెలుపు దిశగా జనసేన పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆదివారం నాడు తెలియ జేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

### కమిషనర్ జయకృష్ణ



**తిరుపతి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ జయకృష్ణ, ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సెప్టెంబర్ 7వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు పై పెట్రోల్ పోసి నిప్పంటించిన మహిళలు



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** ఆదోని పట్టణంలో మున్సిపాలిటీలోకాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న నరసమ్మ (30) ఆదివారం తెల్లవారుజామున స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డు వూడ్చే పనిలో నిమగ్నమైంది ఆ సమయంలో అక్కడికి చేరుకున్న గుర్తుతెలియని మహిళలు ఒక్కసారిగా ఆమెపై దాడికి దిగారు తప్పించుకునేకి అవకాశం లేకుండా ఆమెపై కారం చల్లి వెంట తెచ్చుకున్న పెట్రోల్ పోసి నిప్పు పెట్టడానికి ప్రయత్నించారు అంతలోపు చుట్టూ పక్కన వాళ్ళు సహాయంతో ఆమె బ్రతికి బయటపడింది

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 06 . (నంది పత్రిక ):** అంకితభావంతో విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతు వారి ఉన్నతికి పాటుపడుతున్న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం చాలా సంతోషకరమని ప్రెసిడెంట్ సుధా ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ దండే దస్తగిరి సెక్రటరీ లక్ష్మీకాంత్ రెడ్డి మామిడి మధు సూదన్ రాధిక కైలాస నాథ్ రెడ్డి సుబ్బరామయ్య విజయ శేఖర్ రెడ్డి రాగి రమేష్ అనిల్ సుధా మోహన్ రెడ్డి గండు బాలకృష్ణుడు సాయి సత్యనారాయణ రామచంద్రయ్య ఎల్ఐసి వెంకటేశ్వర్లు రాజశేఖర్ లక్ష్మీనారాయణ కార్తీక్ సుబ్బ నారాయణ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేతుల మీదగా మెడల్ అండ్ సర్టిఫికెట్



**నంది పత్రిక ఆత్మకూరు..** ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు కెవికె స్టేడియం లో శిక్షణ తీసుకుంటున్న 36 మంది బాక్సింగ్ విద్యార్థులు నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొని గెలవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు ఆత్మకూర్ పట్టణంలోని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వారి కార్యాలయంలో కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా మెడల్స్ అండ్ సర్టిఫికెట్ లు అందించడం జరిగింది అలాగే ఆత్మ కూరు కెవికె స్టేడియం లో శిక్షణ తీసుకుంటున్న తైక్వాండో బాల&బాలికలు ఇటీవలే నంద్యాల జిల్లా వ్యాప్తంగా జరిగిన తైక్వాండో పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు ఆత్మకూర్ పట్టణంలోని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వారికార్యాలయంలో కలిసిఎమ్మెల్యే చేతులమీదుగామెడల్స్అండ్ సర్టిఫికెట్ లు క్రీడా కారులకు అందించడం జరిగింది. కార్యక్రమం లో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా మరియు తైక్వాండో కోచ్ ఖాజా హుస్సేన్ మరియు బాక్సింగ్ కోచ్ ఉపేంద్ర పాల్గొన్నారు

# బండి ఆత్మకూరు కస్తూరిబాలో పోలీసుల అవగాహన సదస్సు

**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 6:** బండి ఆత్మకూరులోని కస్తూరిబా మహిళా జూనియర్ కళాశాలలో ఎస్ఐ జగన్మోహన్ ఆదివారం అవగాహన సదస్సును నిర్వహించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని నేరగాళ్లు చేసే మోసాలు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వ్యక్తుల ప్రవర్తనల గురించి విద్యార్థినులకు వివరించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల ఏర్పడే ఇబ్బందులు, అనర్థాలను గురించి వివరించారు. కళాశాల పరిసరాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించినా, ఏదైనా ఇబ్బందులు తలెత్తిన పోలీసులకు వెంటనే సమాచారం అందిస్తే సత్వరమే చర్యలు తీసుకుంటామని ఎస్సై విద్యార్థినులకు వివరించారు. విద్యార్థినిలు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్ఐ వారికి సూచించారు.



# వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

### వినాయక మండపాలు ఏర్పాటు చేయదలచిన వారు ఆన్లైన్ తప్పనిసరి

### ఇస్వి ౦ఱ మహేష్ కుమార్ యాదవ్



**ఆదోని నంది పత్రిక ప్రతినిధి** కర్నూలు ఆదేశాల మేరకు మరియు ఆదోని ఇుూ ఆదేశాల మేరకు ఇస్వి పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాల వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో, గ్రామ పెద్దలతో, ఇతర మతాల పెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ఇస్వి పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక మండపాలు ఏర్పాటు చేయదలచిన వారు ష్ట్రిజూం://స్త్రుఖఅవంప్త్రబ్యిఖజ.అవ్/ఖజూజూశ్రీఅఎౌఅశీఅ్ఖబం నందు నమోదు చేసుకోవలెను. కచ్చితంగా ప్రతి వినాయక మంటపం ఏర్పాటు చేయదలచిన నిర్వహకులు శీఅశ్రీఱఅవ లో పోలీసు వారి యొక్క అనుమతిని తప్పనిసరిగా తీసుకోవాలని, మంటపం ఏర్పాటు చేసినప్పుడు నుండి నిమజ్జనం వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు తెలియజేయడం జరిగింది.

# కనుమరుగవ్వుతున్న పిచ్చుకలు 'కిల కిల' రాగాలు...



**జూపాడుబంగ్లా సెప్టెంబర్ 6 ( నంది పత్రిక )** గ్రామీణ ప్రాంతాల్లో అడవి పరిసర గ్రామాలలో సూర్యోదయం సూర్య సమయం వేళలో పిచ్చుకలు కిలకిల రాగాలు నేడు కనుమరుగయ్యాయి. అంతరించిపోతున్న పిచ్చుకల జాతి... పిచ్చుక మనందరికీ తెలిసిన పక్షి ఒకప్పుడు గ్రామాల్లో పట్టణాల్లో ఎక్కడపడితే అక్కడ కనిపించే ఈ పిచ్చుకలు నేడు కనుమరుగుతున్నాయి. పంట పొలాల్లో ముంగిట్లో కిలకిల శబ్దాలు చేస్తూ సందడి చేసే పిచ్చుకలు నేడు కానరాని పరిస్థితి నెలకొంది. ఇండ్ల ముందు గుంపులు గుంపులుగా తిరుగుతూ మనిషి అలికిడి వినగానే తుర్రుమనే పక్షుల సందడి చూడ ముచ్చటగా ఉండేది. వీటి జీవనశైలి తెలివిగా ఉంటుంది. పొదుగుతాయి వాటి రక్షణ కోసం చెట్లపై గూళ్ళు కట్టుకొని నివసిస్తుంటాయి. అంతేకాక పల్లె గుడిసెలోని చూరులలో ఇల్లు కట్టుకొని జనవాసాలలో మమేకమై జీవిస్తూ ఉండేవి. నేడు వీటి మనుగడ ప్రశ్నార్థకముగా మారింది. సెల్ టవర్ రెడీమేషన్ ఇంధన కాలుష్యము కారణంగా ఇవి జనజీవనము నుంచి కనుమరుగవుతున్నాయి. శరవేగముగా రూపాం తరము చెందుతున్న పట్టణీకరణ అంతరించిపోయే పర్యావరణం గృహ నిర్మాణంలో మార్పులు రసాయనాలతో కూడిన ఆహార పదార్థాలు ద్వారా పిచికలు కనుమరుగవ్వడానికి ముఖ్య కారణాలుగా చెప్పుకోవచ్చు. నేడు పల్లెల్లో కొందరు రైతులు వీటి ఆహారాన్ని దాహార్తి తీర్చేందుకు వరి కంకులను మొక్కజొన్న కంకులను గుత్తులుగా కట్టి వాటి భవిష్యత్తుకు తోడ్పడుతున్నారు. అక్టోబర్ మాసంలో కనబడే పాలపిట్ట దర్శనమిస్తుంది. గద్ద, కోకిల, రామచిలుక, గోరింక, ఇలాంటి పక్షులు మనిషితో మమేకమైన ప్రయోజనాలకు చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వీటి భవిష్యత్తు మారింది. కొందరు పక్షజాతి ప్రేమికులు చెబుతున్న చూసిన ప్రకారం పక్షి జాతి కొంతవరకు వాడుకోవచ్చునని సూచిస్తున్నారు. కృత్రిమమైె ఊళ్లను ఏర్పాటు చేయడము మంటి చిప్పలు నీటిని అందించేంతవరకు కాలుష్యం కలుగుతే వీటి భవిష్యత్తును కొంతవరకు రక్షించుకోవచ్చు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జొన్న, సజ్జ, కుర్రా, వంటి సాంప్రదాయ పంటలను సాగు చేసే రైతులు నేడు పొద్దుతిరుగుడు, మొక్కజొన్న వంటి పంటలను ఎక్కువగా సాగు చేయడం జరుగుతుంది. దీంతో ఆయా పంటల గింజలను తిని జీవనం సాగించే చిన్న పక్షి జాతి అయినా పిచ్చుక మచ్చుకైనా కనిపించని పరిస్థితి నెలకొంది. పిచ్చుక ప్రధానంగా పూరి గుడిసెల్లో పశువుల పాకలో పొలాల గట్ల వెంట ఉన్న చిన్నపాటి పొదలలో గూడులను నిర్మించుకుంటుంది. కొన్ని సంవత్సరాల కిందట రైతులు పిచ్చుకల ఆహారం కోసం దేవాలయాలలో ఇంటి ముంగిట బహిరంగ ప్రదేశాలతో పాటు గ్రామ చావిడిలో చెట్లకు జొన్న కంకులను కట్టేవారు. ఆ పద్ధతి నిదానంగా కనుమరుగవుతుంది. రైతులు అధిక దిగుబడుల కోసం ఉపయోగిస్తున్న క్రిమి సహకారం అందుల వల్ల ఉత్పత్తి అయిన గింజలను పక్షి జాతులు అరిగించడం వల్ల సంతానోత్పత్తి ప్రభావం పడి కనుమరుగుతున్నాయి. అలాగే రైతులు పొలాల గట్ల కున్న చెట్లను నరికి వేయడం వల్ల వాటి ఆవాసాలను కోల్పోయి సుదీర ప్రాంతాల్లోకి వలసలు వెళ్ళవలసిన పరిస్థితులు నెలకొంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వాలు నాగరిక అభివృద్ధితో పాటు పర్యావరణాన్ని రక్షిస్తే పక్షులు అంతరించిపోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# బేతంచెర్ల మోడల్ స్కూల్ తెలుగు టీచర్ గంగుల నాగరాజును ఘనంగా సత్కరించిన యాదవ సేవా సంస్థ.

**బేతంచెర్ల సెప్టెంబర్ 6 ( నందిపత్రిక ).** యాదవ సేవా సంస్థ వారు హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో యాదవ సంఘం లోని అత్యుత్తమ సేవలు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎంపిక చేయగా ఆంధ్రప్రదేశ్ నుండి నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం గొరుమాను కొండ గ్రామ పరిధిలోగల ఎపి. మోడల్ స్కూల్ తెలుగు అధ్యాపకుడు సెలెక్ట్ అయ్యారు. ఉత్తమ వ్యాఖ్యాతగా వ్యవహరించి, ఉత్తమ బోధనలో ముందుకు సాగుతు, కవిగా, అవధానిగా చేసిన సేవను గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని, డా క్టర్. గంగల నాగరాజును ఘనంగా సన్మానించారు. తెలుగు భాషకు సంబంధించి చేస్తున్న కృషిని కొనియాడారు. యాదవ సేవ సంఘం అధ్యక్షులు దేగల శ్రీనివాస్ యాదవ్, మహేష్, శరత్ నాగేష్ లు, ముఖ్య అతిథిగా వర్ర వెంకటేశ్వర్లు,గంగుల నాగరాజును హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాదవ సంఘాల పెద్దలు, నగర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. నాగరాజును యాదవ సేవా సంఘం వారు ప్రత్యేకంగా అభినందించారనిగంగుల నాగరాజు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు.



సోమవారం 07 - 09 -2026

# బోయలకుంట్లలో ఘనంగా అనంతపద్మనాభ స్వామి, వేణుగోపాలస్వామి నూతన దేవాలయాల భూమిపూజ



**సిరివెళ్ల (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో అనంతపద్మనాభ స్వామి మరియు వేణుగోపాలస్వామి నూతన దేవాలయాల నిర్మాణానికి ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు శ్రీమతి భూమా అఖిలప్రియ గారు, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిని శ్రీకాంత్ రెడ్డి గారిని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు,నూతనంగా నిర్మించబోయే ఆలయ ప్రాంగణంలో గ్రామ పురోహితులు శాస్త్రోక్తంగా మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ, గ్రామంలో అనంతపద్మనాభ స్వామి మరియు వేణుగోపాలస్వామి ఆలయాల నిర్మాణానికి భూమిపూజ జరగడం ఎంతో ఆనందకరమైన విషయమన్నారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా ప్రజల ఐక్యతకు, సంస్కృతి మరియు సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తై భక్తులకు ఆధ్యాత్మిక సేవలు అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా దేవాదాయ శాఖలో ఉన్న ఈ ఆలయాల అభివృద్ధి మరియు నిర్మాణాలకు సంబంధించిన ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారం విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, బోయలకుంట్ల గ్రామంలో రెండు నూతన దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ జరగడం గ్రామ ప్రజలందరికీ శు భపరిణామమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ ఆలయాల నిర్మాణం సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ, దాతల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసి, భవిష్యత్ తరాలకు ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని అందించాలన్నారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, బోయలకుంట్ల గ్రామ సహకార సంఘం సొసైటీ చైర్మన్ కాటంరెడ్డి అరుణమ్మ, మరియు బోయలకుంట్ల గ్రామ ఆలయ చైర్మన్ మాచర్ల వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు గ్రామ టిడిపి కార్యకర్తలు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ఈ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బాస్కెట్బాల్, స్కేటింగ్ గ్రౌండ్లను ప్రారంభించిన దస్తగిరి రెడ్డి, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి..

## క్రీడల్లో విజేతలైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన డాక్టర్ దస్తగిరి రెడ్డి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి





**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 6 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా బాబా నగర్ సమీపంలోని శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా మైదానంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాస్కెట్బాల్, స్కేటింగ్ గ్రౌండ్ లను అతిథులు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, భాష ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. గురురాజు ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కేటింగ్ కోర్టు, బాస్కెట్బాల్ కోర్టులను అతిథులు డాక్టర్ దస్తగిరి రెడ్డి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అలాగే ఉత్తమ విద్య విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సత్కరించారు.



# ఉప్పొంగిన ప్రజా చైతన్యం

## అఖిలపక్ష పోస్టుకార్డు ఉద్యమానికి విశేష స్పందన!





### అర్.ఏ.అర్.ఎస్ నుంచి కలెక్టరేట్ తరలించాలి, నూనెపల్లె మార్కెట్ యార్డు భూకేటాయింపును రద్దు చేయాలి.

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 6 ( నంది పత్రిక )** నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని వెంటనే తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఆత్మకూరు బస్టాండ్ నుంచి నంద్యాల మెయిన్ పోస్ట్ ఆఫీస్ వరకు నిర్వహించిన పోస్టుకార్డు ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రెండు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించిన అనంతరం, ప్రజలు స్వయంగా పోస్టుకార్డులపై తమ అభిప్రాయాలు, డిమాండ్లు రాసి ప్రభుత్వానికి పంపేందుకు మెయిన్ పోస్ట్ ఆఫీస్‌లో పోస్టు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దాదాపు 125 ఏళ్ల చరిత్ర కలిగిన =ూ=ాలో తాత్కాలిక కలెక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల వ్యవసాయ పరిశోధనలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వెంటనే ఆ కార్యాలయాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీ కార్యాలయం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని, ఆ కేటాయింపును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు ఏర్వ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్లు ఎజాస్, జానయ్య, మహేశ్వర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చిత్తలూరు శేషపాణి, అడ్వకేట్ శంకరయ్య, యన్. సుబ్బరామయ్య, విద్యార్థి నాయకుడు రాంబాబు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, చౌడప్ప, చింతలయ్య, అడ్వకేట్ నాగేశ్వరరెడ్డి, బొజ్జా దశరథ రామిరెడ్డి, పట్నం రాముడు, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా ఒత్తిడి పెంచడమే లక్ష్యం**ప్రజల అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేసి, ఈ రెండు సమస్యల పరిష్కారానికి ప్రజా ఒత్తిడి పెంచడమే పోస్టుకార్డు ఉద్యమం లక్ష్యమని నాయకులు తెలిపారు. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

**నినాదాలు:**ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేద్దాం!

**ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచుదాం!** ప్రతి ఒక్కరూ పోస్టుకార్డు ఉద్యమంలో భాగస్వాములు అవుదాం!

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

## లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాల ప్రధానం



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 06 . (నంది పత్రిక ):**డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నంద్యాల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ లయన్స్ సభ్యులు శ్రీకాంత్ సహకారంతో కళరాధన ఆఫీసులో ఘనంగా నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి సురేష్,రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్,జోనల్ చైర్మన్ నాగరాజు, లయన్ చాటర్ మెంబర్ ఆంజనేయులు గుప్తా, సీనియర్ సభ్యులు గోల్ల సుదర్శనం,ఎంపీ వి రమణయ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జి పద్మావతి, కేశమ్మ, ఎం.ఆర్.టి ప్రసాద్, రంగనాథ్ లకు ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుంకయ్య, రామయ్య,వాసుకుట్టి మరియు సభ్యులు పాల్గొన్నారు.




# నంద్యాలలో ఉచిత కృత్రిమ కాలు అందజేతకు కొలతలు







### 42 మందికి రూ.50 వేల విలువైన కృత్రిమ కాళ్లు ఉచితం

**నంద్యాల సిటీ బ్యూరో సెప్టెంబర్ 6 ( నంది పత్రిక )** ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో కాళ్లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు అండగా నిలిచేందుకు నంద్యాలలో ఉచిత కృత్రిమ కాలు అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. నంద్యాల ఆయుష్ యోగ కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు కృత్రిమ కాళ్ల కొలతలు తీసుకున్నారు.భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆనంద్ గురూజీ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, డాక్టర్ పబ్బు చిరంజీవి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు లేదా ఇతర కారణాలతో కాళ్లు కోల్పోయిన వారికి సుమారు రూ.50 వేల విలువైన కృత్రిమ కాలును ఉచితంగా అందజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ సేవను తొలిదశలో 30 మందికి పరిమితంగా అందిస్తున్నట్లు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో పాటు డాక్టర్ పబ్బు చిరంజీవి అందిస్తున్న సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కొలతలు తీసుకున్న లబ్ధిదారులకు త్వరలో తేదీని ప్రకటించి కృత్రిమ కాళ్లను అందజేస్తామని తెలిపారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆనంద్ గురూజీ తెలిపారు.భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా చైర్మన్ దస్తగిరి పేర్కొన్నారు.రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ ఆనంద్ గురూజీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో మరిన్ని భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని అన్నారు.

**డాక్టర్ పబ్బు చిరంజీవి మాట్లాడుతూ** షేర్ సొసైటీ ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని, కృత్రిమ కాలు ద్వారా లబ్ధిదారులు తమ రోజువారీ కార్యకలాపాలను మరింత సులభంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఈ నెల 7న ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలకు వేగవంతమైన, పారదర్శకమైన పరిష్కారం అందించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దీనిలో భాగంగా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను సెప్టెంబర్ 7 సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ఈ వేదిక ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించే సమయంలో పేరు, పూర్తి చిరునామా, మొబైల్ నంబర్‌తో పాటు సమస్యకు సంబంధించిన సమగ్ర వివరాలను స్పష్టంగా పొందుపరచాలని కలెక్టర్ సూచించారు. సమస్యకు సంబంధించిన ఆధార పత్రాలు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లను అర్జీతో పాటు జతచేయాలని తెలిపారు. ఇప్పటికే ఇదే సమస్యపై గతంలో ఫిర్యాదు చేసిన వారు తమ పాత అర్జీ రశీదు/ఫిర్యాదు రసీదును వెంట తీసుకురావాలని సూచించారు. దీనివల్ల పాత ఫిర్యాదు వివరాలను పరిశీలించి, తదుపరి చర్యలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ అర్జీల స్థితిగతులను సులభంగా తెలుసుకునేలా ప్రభుత్వం ఎస్ఎంఎస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కార ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు వ్యక్తిగతంగా హాజరై అర్జీ సమర్పించలేని ప్రజలు కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న 1100 టోల్‌ఫ్రీ కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తమ ప్రాంతానికి సమీపంలోని సంబంధిత కార్యాలయాలను ప్రజలు సంప్రదించి సమస్యలను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు. సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, ఆధార పత్రాలతో అర్జీలు సమర్పించడం ద్వారా వాటిని త్వరితగతిన పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య







**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** కేశినేని శివనాథ్ చిన్ని, గద్దె అనురాధ , ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ , ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం ప్రారంభంతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత విస్తృతంగా కొనసాగించేందుకు వేదికగా నిలవనుందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండేలా కార్యాలయాన్ని వినియోగించుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొద్ది నెలల్లోనే పరిష్కారం.. కొల్లేరు రైతులకు ఎంపీ భరోసా





**ఏలూరులో ఎంపీ ని కలిసిన కొల్లేరు రైతులు.**
**పర్యావరణ పరిరక్షణ, రైతుల జీవనోపాధి రెండూ ముఖ్యమేనన్న ఎంపీ.**
**సుప్రీం కోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఎంపీ విశ్వాసం.**
**ఎంపీకి కొల్లేరు రైతుల ధన్యవాదాలు.**
**ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్.**

**ఏలూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక:** కొల్లేరు గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఆదివారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఆయన కార్యాలయంలో కలిశారు. కొల్లేరు భూముల సమస్యపై రైతుల తరపున పోరాడుతున్న ఎంపీకి రైతులు ధన్యవాదాలు తెలియచేశారు. 20,000 ఎకరాలకు పైగానే ఉన్న జిరాయితీ, సొసైటీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. వీటిలో ఎక్కువగా భాగం బీసీ, ఎస్సీ కులాల కు చెందిన వారే ఉన్నారన్న ఎంపీ, ఈ రైతులకు అన్యాయం జరగకుండా చూసేందుకే సుప్రీంకోర్టు సాధికార కమిటీ ( సి ఈ సి) తో కూడా తాను అనేకసార్లు మాట్లాడిన విషయాన్ని ఎంపీ రైతులకు గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలగకుండా, అదే సమయంలో లక్షలాది రైతుల, స్థానిక ప్రజల న్యాయసమ్మత హక్కులు, జీవనోపాధి కాపాడేలా కాంటూరు కుదింపు అంశం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సుప్రీం కోర్టులో కూడా రైతులకు అనుకూలంగా తీర్పు వస్తుందని ఎంపీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొల్లేటికోటకు చెందిన భలే యేసురాజు నేతృత్వంలో రైతులు ఎంపీని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు, కార్యకర్తల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన ఎంపీ, ప్రతి వినతిని సావధానంగా విని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.





## బండి ఆత్మకూరు జూనియర్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య



**బండి ఆత్మకూరు నంది పత్రిక సెప్టెంబర్ 6 :** బండి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న లోకేష్(19) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అవుకు మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన లోకేష్ గత సంవత్సరం విజయవాడలోని అమృత సాయి కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరాడు. అయితే అక్కడ చదువు ఇష్టం లేదని తెలియడంతో, బండి ఆత్మకూరులో లోకేష్ పెద్దమ్మ ఇంటికి చేరాడు. ఈ ఏడాది బండి ఆత్మకూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం బైపిసి లో చేరాడు. హఠాత్తుగా లోకేష్ ఉరివేసుకొని మృతి చెందడంతో తోటి విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. లోకేష్ కు చదువు పైన ఇష్టం లేదని తండ్రి ప్రసాద్ ఫిర్యాదు చేశారని ఎస్ఐ పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

# జనసేనలో కీలక నేతగా మారిన పశువుల నరేంద్ర యాదవ్

### మరో పదవి వరించడంతో సిరివెళ్లలో వ్యక్తం అవుతున్న హర్షాభిరేఖాలు

**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని జనసేన పార్టీ ముఖ్య నేత పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న పసుల నరేంద్ర యాదవ్ కీలక నేతగా మారారు. నంద్యాల జిల్లాలో శిరివెళ్ల మండల కేంద్రంలో సామాన్య కార్యకర్తగా రాజకీయ అరంగేటం చేసి జనసేన పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి లో భాగంగా క్యాడర్ కు దిశానిర్దేశం చేస్తూ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు స్ఫూర్తిదాయకంగా పశువుల నరేంద్ర యాదవ్ నిలుస్తున్నారని నంద్యాల జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పశువుల నరేంద్ర యాదవ్ ఎన్ని ఉన్నత పదవులు వరించిన ఎంత ఎదిగినా ఒదిగి ఉన్న నేతగా తన పని తాను క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుంటూ వెళుతున్నారు. మొదటి నుంచి మెగా అభిమాని అయిన పసుల నరేంద్ర యాదవ్ అంచెలంచెలుగా ఎదుగుతూ అరుదైన మైలురాళ్లను అందుకుంటున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 1000 సభ్యత్వాలు పూర్తి చేసిన మొదటి వ్యక్తిగా రికార్డు సృష్టించిన ఆయన గతంలో జనసేన పదవుల పరిశీలకుడిగా నియోజకవర్గ మెగా యూత్ ఫోర్స్ సమన్వయకర్తగా సేవలు అందించారు.ఈ నిరంతర కృషిని గుర్తించిన పార్టీ అధిష్టానం తాజాగా నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం వల్ల పార్టీ క్యాడర్ లో మరింత నూతన ఉత్సాహం నెలకొన్నది ఇలా నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను వరిస్తున్న ఈ వరుస పదవులు పార్టీలో నరేంద్ర గారి ప్రతిభను విలువలతో కూడిన రాజకీయాన్ని ప్రత్యేకతను చాటుతున్నాయి. ఈ సందర్భంగా పశువుల నరేంద్ర యాదవ్ ను జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో శు భాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారమే లక్ష్యం

### నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 06(నంది పత్రిక):–** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు నేడు జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ ఎస్ ) నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వినతులను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని, అర్జీల పరిష్కార స్థితిని టోల్‌ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించాలని ఆదేశించారు.

# యాదావిధిగా నేడు (సెప్టెంబర్ 7 న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాల లో ప్రజా సమస్య ల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం, సెప్టెంబర్6, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంసెప్టెంబర్ 7వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వ హించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారులి. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వ యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడి నట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా కూడా నమోదు చేసుకో వచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కా ర ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్ర దించవచ్చని సూచించారు. క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి మిమ్మల్ని సంప్రది స్తారని అన్నారు. నడవలేని వారు, మంచానికే పరిమి తమైన వారు, తీవ్రమైన అనారో గ్యంతో బాధపడు తున్న వారిని పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలకు తీసుకు రాలవద్దని తెలిపా రు.అలాంటి వారి సమస్యలను కుటుంబ సభ్యులు లేదా ప్రతినిధుల ద్వారా తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. .

# సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పర్యటన

## మెగా జాబ్ మేళా, యోగా సెంటర్ ప్రారంభం, ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొననున్న మంత్రి



**ధర్మవరం, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక:** సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ధర్మవరం నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పలు ముఖ్యమైన కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వెల్లడించింది.

**సెప్టెంబర్ 8న మెగా జాబ్ మేళా....** సంస్కృతి సేవా సమితి సహకారంతో, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తేదీ మంగళవారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని సిఎన్బి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాలో మాజీ డీఆర్డీఓ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు జి. సతీష్ రెడ్డితో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొంటారు. ధర్మవరం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడం, వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగ అవకాశాలను పొందేలా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొంది.

**సెప్టెంబర్ 9న యోగా సెంటర్ ప్రారంభం....**

సెప్టెంబర్ 9వ తేదీ బుధవారం ఉదయం 9:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌పై నూతనంగా ఏర్పాటు చేసిన యోగా సెంటర్‌ను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించనున్నారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ యోగా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ప్రస్తుత జీవనశైలిలో యోగా, వ్యాయామం, ఆరోగ్యకరమైన అలవాట్లకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా యోగా కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడవచ్చని పేర్కొంది.

**ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మంత్రి....**

అదే రోజు ఉదయం 10:00 గంటలకు ధర్మవరం రూరల్ మండలంలోని గొట్లూరు గ్రామంలో నిర్వహించనున్న ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఓబీసీ వర్గాల సంక్షేమం, వారికి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. రెండు రోజుల ధర్మవరం పర్యటనలో భాగంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

# 2025 డీఎస్సీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

## టెట్ లో అర్హత లేకుండా డీఎస్సీలో ఉద్యోగాలు ఎలా వచ్చాయి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి - కె శ్రీనివాసులు




**కర్నూల్ సిటీ నందిపత్రిక** 2025 డి యస్ సి నియామకాల్లో అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ డీఎస్సి అవకతవకలపై ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుతుందని,టెట్ అర్హత లేకుండా డీఎస్సీ లో ఉద్యోగాలు ఎలా వచ్చాయి అని వారు ప్రశ్నించారు. కర్నూలు జిల్లా కౌతాళంలో స్పోర్ట్స్ కోటాలో అర్హత లేనివారికి ఉద్యోగాలు ఇచ్చిన ఘటన బట్టబయలైంది ఈ అక్రమాలను వెలుగు తీసిన బిగ్ టీవీ ప్రచారాలను ఆపివేయడం కూటమి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం అని వారు అన్నారు. డీఎస్సిలో నియామకాలపై చర్చకు సిద్ధమని పదేపదే చెప్పే నారా లోకేష్ మరి మీడియా స్వేచ్ఛను ఎందుకు అరిస్తున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందిన ఈ డబ్ల్యూ యస్ వికలాంగుల వంటి దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారని ఆధారాలతో సహా బయటపడుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ డిఎస్సీ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడమే కాకుండా సి.బి.ఐ విచారణ జరిపించాలని, ఇప్పటికె కర్నూలు జిల్లాలో ప్రభాకర్ గౌడ్ దొంగ స్పోర్ట్స్ సర్టిఫికేట్లు ద్వారా ఉద్యోగం రుజువైందని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా దొంగ సర్టిఫికెట్లతో 21 మంది ఉద్యోగాలు పొందారని, కావున అలాంటి వారిని మరియు వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి నిజమైన లబ్ధిదారులకి ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా అధికారం చేతిలో ఉంది కదా అని మీడియా పైన ఆంక్షలు విధిస్తూ డీఎస్సీ అక్రమాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేస్తామంటే ఏఐవైఎఫ్ గా చూస్తూ ఊరుకోమని డిఎస్సీ అభ్యర్థులతో కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి బీసన్న, రాజు, రాజివ్, జిల్లా సమితి సభ్యులు సురేషు, రాజు, నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పశువుల త్రాగునీటి అవసరం కోసమే నీరు



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆత్మకూరు మండలంలోని విడుదల త్రాగునీటి అవసరాలకే నీటి విడుదల : ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖరరెడ్డి, అన్నారు ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు లేక బావులలో బోర్లలో ఉన్న నీరు ఎండిపోవడంతో రాబోయే కాలంలో ఎల్ నినో ప్రభావం ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది కావున రైతులు ప్రజలు ఆలోచించి ఈ నీటిని పశువులకి ప్రజలకి తాగుట కొరకే వినియోగించుకోవాలని తెలియజేశారు సుడిగాలి పర్యటనలో భాగంగా ఎర్ర గూడూరు కెనాన్ లాక్ ఇన్ వద్దా ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి సారె సమర్పించినారు ఎల్ నినో ప్రభావం జూన్ నెల వరకు కొనసాగే అవకాశం ఉంది దయచేసి రైతులు ఎవరు పంటలువేసుకోవద్దు, ప్రజల, పశువుల త్రాగునీటి అవసరాల కోసమే నీటిని వినియోగించుకోండి.త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు సీఎం చంద్రబాబు గారి ఆదేశాల మేరకు నీటి విడుదల కావుకమిటీలు ఏర్పాటు చేసుకొని సమన్వయంతో అన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేలా చూడండి. వైసీపీ నాయకుల మాయమాటలు నమ్మి పంటలు వేసుకొని ప్రజలు నష్టపోకండిసూపర్ ఎల్ నినోతో ప్రపంచమే అతలాకుతలం అవుతోంది, ఎండలు అంటే తెలియని దేశాలు సైతం ఎండల తీవ్రతతోఅల్లాడిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు



# కంటి వైద్య పరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే భూమాఅఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్ 6 నంది పత్రిక** ఆళ్లగడ్డ లోని అవోపా కార్యాలయంలో ఆదివారం సుశీల నేత్రాలయం వారి సహకారంతో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం ఏర్పాటుచేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కు వైద్యులు కంప్యూటర్ తో వైద్య పరీక్షలు నిర్వహించి టెస్ట్ లు చేయగా బోర్డుపై ఉన్న అన్ని అక్షరాలు అన్ని చదివి చెప్పడంతో ప్రస్తుతం ఎలాంటి కంటి సమస్యలు లేవని వైద్యులు ధ్రువీకరించారు.

# నేడు (7వ తేదీ) పీజీఆర్ఎస్ కార్యక్రమం..!

**కడప, బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6: నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కలెక్టరేట్ సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించనున్నట్లు డీఆర్వో మల్లికార్జునుడు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలతో హాజరై వినతిపత్రాలు సమర్పించాలని కోరారు. అలాగే గతంలో సమర్పించిన అర్జీల వివరాలు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవచ్చని, పాత అర్జీలకు సంబంధించిన రసీదు ఉంటే వెంట తీసుకురావాలని సూచించారు.

# భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్‌కు ఆర్థిక సహాయం చేసిన టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ

**కర్నూల్ సిటీ నంది పత్రిక** భగత్ సింగ్ సుందరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో అంబులెన్స్ ఏర్పాటు చేయడానికి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ తనవంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలు, సామాన్య ప్రజలకు అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించిన గుడిసె ఆది కృష్ణమ్మ , ఈ సామాజిక సేవా కార్యక్రమానికి తన వంతు సహకారం అందించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఆమె కోరారు. సమాజ సేవలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.



# కొత్త పింఛన్లకు ధరఖాస్తు చేసుకోండి

### - ఎంపిడిఓ మేరీ

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని అర్హులైన లబ్దిదారులు కొత్త పింఛన్లకు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ మేరి ఆదివారం తెలిపారు. మండలంలో అర్హత ఉండి సామాజిక పింఛన్లు పొందని వారు ఏవరైనా ఉంటే కొత్త పింఛన్లు పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. నేటి నుంచి ఈనెల 16 వ తేదీవరకు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హత ఉంటే చాలని మధ్య దళారులు ఏవరైనా పింఛన్ ఇప్పిస్తామంటే మోసపోవద్దు అని తెలిపారు. ధరఖాస్తు చేసుకో దలచిన వారు స్వగ్రామ కార్యాలయాలను తప్పకుండా సంప్రదించాలని వెల్లడించారు. ధరఖాస్తు చేసుకోవాలంటే ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఆధాయ ధృవీకరణ పత్రం, సంబంధిత పింఛన్ కేటగిరీకి అవసరమైన ధృవపత్రాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# నంద్యాలరోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో పి.డి. శ్రీనివాసులకు ఘన సన్మానం




**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 06 (నంది పత్రిక):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడారంగంలో మరియు స్కౌట్ మాస్టర్‌గా విశిష్ట సేవలు అందిస్తున్న రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాల, రఫిజికల్ డైరెక్టర్ పేరూరు శ్రీనివాసులు గారిని రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీస్తూ, స్కౌట్ మాస్టర్‌గా వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు తీర్చిదిద్దడంలో శ్రీనివాసులు చేస్తున్న విశేష కృషిని రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు. క్రీడలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఆయన చేస్తున్న సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా పేరూరు శ్రీనివాసులు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సన్మానం ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా, ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం విద్యార్థుల క్రీడా, స్కౌటింగ్ విజయాలకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. శ్రీనివాసులు కి లభించిన ఈ గౌరవంపై పాఠశాల హరి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# మోటార్ సైకిల్ ను ఢీకొన్న కారు ఇద్దరికీ గాయాలు.

**రుద్రవరం ప్రతినిధి సెప్టెంబర్ 06 (నంది పత్రిక):** మండలంలోని నరసాపురం పెట్రోలు బంకు సమీపంలో మోటార్ సైకిల్ ను కారు ఢీకొన్నసంఘటన లో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసుల వివరాల మేరకు మందలూరు గ్రామానికి చెందిన గుర్రప్ప జంబులదిన్నె గ్రామానికి చెందిన దివాకర్ ఇద్దరు కలిసి మోటార్ సైకిల్ పై టి లింగం దిన్నె గ్రామంలో తప్పెట వాయించి ఇంటికి తిరిగి వస్తూ నరసాపురం పెట్రోల్ బంకు దగ్గర మోటార్ సైకిల్ కు పెట్రోలు పట్టించుకోవడానికి వెళుతుండగా ఆళ్లగడ్డ వైపు నుంచి తెలంగాణ రాష్ట్రానికి చెందిన కారు వచ్చి మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న గుర్రప్పకు తీవ్ర గాయాలు కాగా దివాకర్ కు గాయాలు అయ్యాయి అన్నారు. వీరి ఇరువురిని చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఉదయానంద ఆసుపత్రికి తరలించారు అన్నారు. గుర్రప్ప భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వెలుగోడు సమీపంలో రోడ్డు ప్రమాదం: వ్యక్తి మృతి.

### కూతురి వద్దకు వెళ్తూ మార్గమధ్యంలో దుర్మరణం.



**వెలుగోడు సెప్టెంబర్ 06 నంది పత్రిక:** మండల పరిధిలోని మోడల్ స్కూల్ సమీపంలో ఆది వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం... ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం నీలకంఠా పురం గ్రామానికి చెందిన పెద్ది వెంకట నారాయణ (48) పాములపాడు మండలం కృష్ణానగర్‌లో ఉంటున్న తన కూతురిని చూడటానికి ద్విచక్ర వాహనం (ఏపీ 39 ఎల్ ఎస్ 5126) పై వెళుతూ ఉండగా వెలుగోడు గ్రామం వెలుపల ఉన్న మోడల్ స్కూల్ సమీపానికి చేరుకో గానే, ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కిందపడిపోయాడు. రోడ్డు కుడివైపున ఉన్న చిన్న గుంత లో పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.తండ్రి మృతిపై సమా చారం అందుకున్న కూతురు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు వెలుగోడు సబ్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు 5,100 నగదు స్వాధీనం

### ఎస్ఐ రామిరెడ్డి

**ఉయ్యాలవాడ సెప్టెంబర్ 6 నంది పత్రిక** ఉయ్యాలవాడ మండల పరిధిలోని రూపనగుడి గ్రామ పొలిమేరలో గల కంపచెట్లలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఉయ్యాలవాడ పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటనకు సంబంధించి ఉయ్యాలవాడ రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సమాచారం అందుకున్న ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతంలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురి లో ఇద్దరు పారిపోగా మిగిలిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, వారి వద్ద నుండి రూ. 5,100/- నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామిరెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండల పరిధిలో ఎవరైనా సరే పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# కర్నూలు జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** సెప్టెంబర్ 14 వ తేదీ నుండి వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక మంటపాల ఏర్పాటుకు హెచ్ టీ టీ పి యస్ ://గణేష్ ఉత్సవ్ .నెట్ ద్వారా సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమలు చేస్తోందని, అనుమతుల కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పూర్తిగా ఉచితమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదివారం తెలిపారు. జిల్లాలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను శాంతియుత వాతావరణంలో, అవాంఛ నీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని కర్నూలు ఎస్పీ జిల్లా ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు.జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్ డివిజన్ లలో శాంతియుత సమావేశాలు ఏర్పాటు చేసుకొని గణేష్ మండపాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు అవసరమైన పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్/పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అనుమతులను సులభంగా ఒకే వేదిక ద్వారా పొందేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గణేష్ ఉత్సవ్ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

**ఆన్‌లైన్‌లోనే అనుమతులు** ప్రజలు హెచ్ టీ టీ పి యస్ ://గణేష్ ఉత్సవ్ .నెట్ అనే వెబ్సైట్ నందు గణేష్ మంటపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలతో పాటు మరికొన్ని వివరాలను నమోదు చేసి దరఖాస్తును, ఈ క్రింది విధంగా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకునే విధానం గణేష్ ఉత్సవాల నిర్వహణకు మొదటగా దరఖాస్తు చేయదలచిన వారు హెచ్ టీ టీ పి యస్ ://గణేష్ ఉత్సవ్ .నెట్ వెబ్ సైట్ ఓపెన్ చేసి న్యూ అప్లికేషన్ అనే ఆప్షన్ నుఎంచుకోవాలి.తరువాత దరఖాస్తు దారుని మొబైల్ నెంబర్ ను ఎంటర్ చేయవలయును. తరువాత సదరు మొబైల్ నెంబర్ కు వచ్చిన ఓటీపీ ను నమోదు చేయవలయును.ఆ తరువాత దరఖాస్తు దారుని పేరు, అడ్రస్ మరియు కమిటి సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి సబ్మిట్ చేయవలయును.అప్లికేషన్ ఐడి నెం. (యూనిక్ ఐడి ) జనరేట్ చేయబడి, సదరు దరఖాస్తు పోలీస్ శాఖ యొక్క అనుమతి కోసం వారి లాగిన్స్ కు వెళుతుంది. అధికారులు ఆ దరఖాస్తును పరిశీలించి, అనుమతించిన తరువాత ఆ వివరాలు వెబ్ సైట్ నందు వచ్చును. దీనికోసం ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు. అనుమతికి సంభందించిన క్యూ ఆర్ కోడ్ మరియు నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలను తెలిపే ఒక బుక్ లెట్ డౌన్ లోడ్ అగును. నిర్వాహకులు నిరభ్యంతర పత్రం (యన్ ఓ సి ) మరియు నియమ నిబంధనలు కూడిన పత్రాలను ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచవలెను.

గస్తీ పోలీసులు క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.అనుమతి పొందిన ప్రతి మండపానికి క్యూ ఆర్ కోడ్ తప్పనిసరిగా ఉండాలి.నిర్వాహకులు ఆ క్యూ ఆర్ కోడ్‌ను మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాలి.విద్యుత్ వైరింగ్‌ను సురక్షితంగా ఏర్పాటు చేయించాలి.షార్ట్ సర్క్యూట్‌లు, అగ్ని ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మండపం వద్ద తగినంత ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచుకోవాలి.ఉత్సవ కమిటీ సభ్యులు, వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.రాత్రి వేళల్లో మండపాల వద్ద కనీసం కొంతమంది బాధ్యత వహించేలా ఏర్పాటు చేసుకోవాలి.అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.మండపాల వద్ద, నిమజ్జన ఊరేగింపుల్లో అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదు.మద్యం సేవించి అధిక సౌండ్ సిస్టం తో డ్యాన్స్ లు చేయడం వల్ల



గుండెపోటు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి.పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, పోలీస్ స్టేషన్లు ,ప్రభుత్వ కార్యాలయాలు తదితర సున్నిత ప్రాంతాల వద్ద నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.ఇతరుల మనోభావాలకు ఇబ్బందికలిగించకూడదుట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు తగినంత మంది వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి.పోలీసుల అనుమతి లేకుండా ఊరేగింపులు నిర్వహించరాదు.

**సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దు.**

సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, నిర్ధారణ లేని వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, వాటిని ఫార్వర్డ్ చేయవద్దని ఎస్పీ సూచించారు. ఏదైనా అనుమానం లేదా సమస్యలు ఉంటే స్థానిక పోలీసులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని కోరారు. జిల్లా ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు,యువత, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల వారు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు ఎక్కడైనా సమస్యలుంటే అత్యవసర పరిస్థితుల్లో డయల్112 లేదా డయల్100 కు లేదా స్థానిక పోలీసులను గాని సంప్రదించాలని సూచించారు. కర్నూలు జిల్లా మత సామరస్యానికి ప్రతీక గా గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ముట్టడి: మత్స్యకారుల ఆందోళన

**తెలుగు గంగ రిజర్వాయర్‌లో చేపల వేటకు అనుమతి ఇవ్వాలని డిమాండ్**

**అధికారులు స్పందించకపోవడంతో పత్రికల ద్వారా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి**

**650 కుటుంబాల జీవనోపాధిని కాపాడాలని వేడుకోలు**



**వెలుగోడు, సెప్టెంబర్ 06నంది పత్రిక:** తెలుగు గంగ రిజర్వాయర్‌లో చేపల వేటకు వెళ్లేందుకు అనుమతి కల్పించాలంటూ వెలుగోడు రేంజ్ ఫారెస్ట్ కార్యాలయాన్ని శుక్రవారం స్థానిక మత్స్యకారులు ముట్టడించారు. అటవీ శాఖ అధికారుల తీరుకు నిరసనగా కార్యాలయం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం నాయకులు మాట్లాడుతూ... వెలుగోడు ప్రాంతానికి చెందిన తమ కుటుంబాలన్నీ గత 30 ఏళ్లుగా తెలుగు గంగ రిజర్వాయర్‌లోనే చేపలు పట్టుకుంటూ, ఆ వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు రిజర్వాయర్‌లోకి వెళ్లే అటవీ మార్గాన్ని అడ్డుకుంటూ, చేపల వేటకు వెళ్లకుండా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. ఫారెస్ట్ అధికారుల ముందస్తు హెచ్చరికలు, ఆంక్షల వల్ల సుమారు 650 మత్స్యకార కుటుంబాలు తీవ్ర ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి దాపరించిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల గైర్హాజరు విలేకరుల సమక్షంలో ఎమ్మెల్యేకు విజ్ఞప్తి:** ఆందోళన చేపట్టిన సమయంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్‌లో అధికారులు ఎవరూ అందుబాటులో లేకపోవడం, వారి నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో మత్స్యకారులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. దీంతో అక్కడికక్కడే పత్రికా విలేకరుల సమక్షంలో శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డికి తమ నివేదనను పత్రికల ద్వారా తెలియజేశారు."మా 650 మత్స్యకార కుటుంబాల ఆకలి కేకలను గుర్తించి, దయచేసి జిల్లా అటవీ శాఖ అధికారితో డిఎఫ్ఓ వెంటనే మాట్లాడాలి. రిజర్వాయర్‌లోకి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో చేపలు పట్టుకునేలా తగిన అనుమతులు, రాకపోకలకు వెసులుబాటు కల్పించాలి" అని పత్రికా ముఖంగా ఎమ్మెల్యేను కోరారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, తమ సాంప్రదాయ వృత్తిని, జీవనోపాధిని నిలబెట్టాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు.



# శ్రీశైలం దేవస్థానంలో వైభవంగా స్వర్ణరథోత్సవం





**శ్రీశైలం సెప్టెంబర్ 06(నంది పత్రిక)** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని (06.09.2026) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.

**అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.** ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని,

దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణానికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.

అనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, తప్పెట చిందులు, మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.

ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యురాలు శ్రీమతి జిల్లెల శ్రీదేవి, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు

శ్రీ ఎ. శ్రీనివాసులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.





# జనసేన జిల్లా సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ గా బుద్ధప్రసాద్



**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** స్థానిక సంస్థల ఎన్నికల జనసేన జిల్లా సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ గా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదు నియమిస్తూ జనసేన అధిష్ఠానం శనివారం ఉత్త ర్వులు జారీ చేసింది. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గంతో పాటు నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్ గాను ఆయనకు బాధ్యతలు అప్పగించారు. కృష్ణాజిల్లా సమన్వయ కమిటీలో సభ్యులుగా బండి రామకృష్ణ, పినిశెట్టి నాగచాయాదేవి, చిలకలపూడి పాపారావును నియమించారు. వీరికి సహాయకులుగా బచ్చు కృష్ణకుమారి, రత్నం నాగేశ్వరరావు, వేమూరి త్రినాథ్, మోకా రవి, ఎ.రాజ్యలక్ష్మి, పుల్లేటి దుర్గారావు, బొప్పన శివప్రసాద్ నియమితులయ్యారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు కొత్త దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం మార్గదర్శకాలు

## గుడివాడ పురపాలక సంఘ కమీషనర్ ఎస్. మనోహర్

**గుడివాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన మరియు మంజూరుకు నూతన మార్గదర్శకాలను జారీ చేసిందని గుడివాడ పురపాలక సంఘ కమీషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. ప్రభుత్వ మెమో నం. 3407491/1/2026, తేదీ 06.09.2026 ప్రకారం ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గుడివాడ పట్టణ పరిధిలోని అర్హులైన ప్రజలు స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా కొత్త పింఛన్ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని, దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వఖ్జ ధృవీకరణ నిర్వహిస్తారని తెలిపారు. కొత్త పింఛన్ దరఖాస్తుల స్వీకరణ మరియు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ 07.09.2026 నుండి 16.09.2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం అర్హత పరిశీలన, భౌతిక ధృవీకరణ, సంబంధిత అధికారుల పరిశీలన మరియు సిఫార్సు ప్రక్రియ నిర్ణీత కాలపరిమితిలో జరుగుతుందని పేర్కొన్నారు.వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర పింఛన్ కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తులు పరిశీలించి అర్హత ఉన్న వాటిని తదుపరి ప్రక్రియకు సిఫార్సు చేస్తామని, పింఛన్ మంజూరు ప్రభుత్వ ఆమోదం మరియు బడ్జెట్ లభ్యతకు లోబడి ఉంటుందని కమీషనర్ తెలిపారు. అవసరమైన ప్రధాన ధృవపత్రాలు 1. ఆధార్ కార్డు2. రైస్ కార్డు / ఆదాయ ధృవపత్రం 3. వృద్ధాప్య పింఛన్‌కు వయస్సు ధృవీకరణ4. వితంతు పింఛన్‌కు భర్త మరణ ధృవపత్రం 5. దివ్యాంగ పింఛన్‌కు 40% లేదా అంతకంటే ఎక్కువ బెంచ్‌మార్క్ డిసేబిలిటీ కలిగిన సర్టిఫికెట్ 6. ఇతర కేటగిరీలకు సంబంధిత శాఖల ధృవపత్రాలు. అర్హులైన గుడివాడ పట్టణ ప్రజలు నిర్ణీత గడువులో స్వర్ణ వార్డు కార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కమీషనర్ ఎస్. మనోహర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజల సమస్యలు తెలుసుకొని సమస్యను తీరుస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..



**బాధిత రైతు కుటుంబానికి అండగా నిలిచిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి**

**నెల్లూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్,6 నంది పత్రిక**

అల్లూరు మండల ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానెప్పుడూ ముందుంటానని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మరోసారి నిరూపించారు.ఆదినారాయణపురం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కొండూరు తిరుపతి అనే రైతుకు చెందిన గడ్డివామి దగ్ధమైన విషయం తెలిసి ఎమ్మెల్యే స్పందించారు. ఆదివారం స్వయంగా ఆదినారాయణపురం గ్రామానికి చేరుకుని, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును బాధితుడిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ "రైతులకు నష్టం వాటిల్లితే చూస్తూ ఊరుకోం. తిరుపతి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం" అని కొండూరు తిరుపతి కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనంతరం బాధితునికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ,సమయానుకూలంగా స్పందిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఉదారతపై స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఆళ్లగడ్డలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





## ఆళ్లగడ్డలో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వస్తే తాము కూడా సహాయ సహకారాలు అందిస్తాం.. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబరు 6నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణం లోని అవోపా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రారంభించారు. ప్రముఖ వైద్యులు డా. ఏవి రామసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో తమ తండ్రి అమరావతి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం కర్నూలుకు చెందిన సుశీల నేత్రాలయం వారి సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం కుటుంబంతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఆయన తండ్రి లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఆయన కుమారులు డాక్టర్ రామ సుబ్రమణ్యం , శోభన్ ప్రసాద్, డాక్టర్ల బృందాన్ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేకంగా అభినందించారు. ఆళ్లగడ్డలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే తమ వంతు కూడా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ను డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, అవోపా సంఘ నాయకులు వెంకటసుబ్బయ్య, డా. ప్రభాకర్, హిందీ పండిట్ జనార్ధన్, అవోపా మహిళా విభాగం ప్రెసిడెంట్ సుజాత లు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 270 మంది రోగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించి కంటి అద్దాలు మందులను అందజేశారు. వీరిలో ఆపరేషన్ అవసరమైన రోగులను గుర్తించి సర్జరీలు కూడా చేసేందుకు ముందుకు వచ్చారు. కంటి వైద్య శిబిరాన్ని విజయ వంతం చేసిన డాక్టర్ల బృందానికి, ఆవోపా సభ్యులందరికీ డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులందరికీ అన్నదాన సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏవి రామసుబ్రమణ్యం, ఆయన సతీమణి అమరావతి కృష్ణవేణి, తల్లి వెంకటసుబ్బమ్మ, సోదరుడు ట్రాన్స్కో డి . ఈ.శోభన్ ప్రసాద్, పోలేపల్లి సత్యనారాయణ, డాక్టర్ గౌరీ శంకర్, డాక్టర్ వేణు, డాక్టర్ సాగర్, మెడికేర్ ల్యాబ్ టెక్నీషియన్ రఫీ తదితరులు పాల్గొన్నారు.






# ధనియాలపేటలో వైభవంగా శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలు....




## అమ్మవారిని దర్శించుకొని పూజలు చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గంగానమ్మ చెట్టు వద్ద, ఐశ్వర్యాంబిక ఆలయంలో.... భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన కూటమి నాయకులు పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్న మహిళా భక్తులు... అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే రాము

**గుడివాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6: నంది పత్రిక** గుడివాడ పట్టణంలోని ధనియాలపేటలో శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. కూటమి నాయకులతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా భక్తులతో కలిసి అమ్మవారి జాతర ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే రాము.. ప్రణవాశ్రమం వద్ద గల శ్రీ గంగానమ్మ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఐశ్వర్యాంబిక ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి సంబరాల సందర్భంగా నిర్వహించిన జాతర ఊరేగింపులో ఎమ్మెల్యే రాము భక్తులతో కలిసి నడవడంతో స్థానిక యువతలో ఉత్సాహం నెలకొంది. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి పొంగళ్లను సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....

శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులు గుడివాడ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి సంబరాల్లో భక్తులతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబరాలు ప్రజలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువస్తున్నాయని తెలిపారు. అమ్మవారి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో గుడివాడ నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

అమ్మవారి సంబర వేడుకల్లో జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు లింగం ప్రసాద్,చేకూరి జగన్మోహన్రావు, లింగం ప్రసాద్ ,రామిదేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ, రేలా నరేంద్ర, మజ్జాడనాగరాజు, దేవాది నాగేశ్వరావు, టెక్కలి నాగరాజు, రేలా రఘు, సింగి శెట్టి లక్ష్మి, మారగాని లలిత కుమారి,పేరు సాయిబు, ఆలయ కమిటీ సభ్యులు రాజారావు, శివయ్య, వెంకటేశ్వరరావు, సింహాద్రి, కోటిరెడ్డి, వెంకన్న, భద్రయ్య , పెద్ద సంఖ్యలో స్థానిక యువత, భక్తులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఎరువుల డిపో ప్రారంభం రైతులకు ఇక ఎరువుల కొరత ఉండదు



## ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

**విజయవాడ చింతలపూడి బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు.చింతలపూడి మండలం సీతానగరం గ్రామంలోని పిఎసిఎస్ గోడౌన్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల డిపోను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ – ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో రైతులకు ఎరువులు సకాలంలో, సబ్సిడీ ధరకే అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఈ డిపో ఏర్పాటు చేశామన్నారు. రైతు కష్టపడితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అందుకే రైతుకు అండగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, ఏఎంసి చైర్మన్ చీదరాల దుర్గా పార్వతి మధుబాబు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, మండల నాయకులు, సొసైటీ చైర్మన్లు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రేపు "డయల్ యువర్ కమీషనర్ ప్రోగామ్ "

**గుడివాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** రేపు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు గుడివాడ పురపాలక సంఘ కమీషనర్ వారి అధ్యక్షతన " స్పెషల్ డయల్ యువర్ కమీషనర్ " కార్యక్రమం నిర్వహించబడుతుంది దీనిలో భాగంగా ముఖ్యంగా పారిశుధ్య సమస్యలు & త్రాగునీటి సమస్యలు, వీధి దీపాలు కు సంబంధించి ప్రజలు ఈ క్రింది నెంబర్ కు ఫోన్ చేసి మీ ఫిర్యాదును తెలియజేయవచ్చు... ఫోన్ నెంబర్ : 8712624774 ప్రజలు తెలియజేసిన పారిశుద్ధ్య మరియు త్రాగునీటి, వీధి దీపాలు కు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం కృషి చేయబడును. యధావిదంగా కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరణ కూడా కొనసాగుతుంది.

# అభివృద్ధి కోసం మేయర్లు చైర్మన్ల పదవులు విద్యావంతులకు అవకాశం ఇవ్వండి....

## అన్ని రాజకీయ పార్టీలకు లంకిశెట్టి విజ్ఞప్తి.....



**మచిలీపట్నం బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** అతి త్వరలో జరగబోయే కార్పొరేషన్, మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ ఎన్నికలలో మేయర్లు చైర్మన్లు పోస్టులకు విద్యావంతులను ఎంపిక చేయాలని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కె.పవన్ కళ్యాణ్ కు వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వై జగన్మోహన్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచిలీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చాలా కాలం తర్వాత చైర్మన్లు మేయర్లు పోస్టులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నికల విధానానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం స్వాగతించ దిగిన విషయమని బాలాజీ అన్నారు. అయితే జిల్లా పరిషత్లు, కార్పొరేషన్లు మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే అధ్యక్ష స్థానంలో విద్యావంతులని ఎంపిక చేయాలని బాలాజీ అన్నారు. స్థానిక సంస్థల అభివృద్ధితో పాటు కౌన్సిల్ నిర్వహించే సామర్థ్యం, మినిట్స్ రాసే విజ్ఞానం, ప్రభుత్వ జీవోలను చదివే విద్య కూడా ఎంతకన్నా అవసరం అని అన్నారు. నిధులు కోసం రాష్ట్ర స్థాయిలోనూ జాతీయ స్థాయిలోనూ జరిగే మేయర్లు చైర్మన్ సదస్సులో పాల్గొని మాట్లాడడానికి కనీసం రెండు భాషలైన తెలిసి ఉండాలని బాలాజీ అన్నారు. వర్గ రాజకీయాల కోసం కులాల కుంపట్ల కోసం అర్హత లేని వారిని తమ స్వార్థం కోసం అభ్యర్థులుగా ఎంపిక చేస్తే చివరకు నష్టపోయేది స్థానిక సంస్థలు మరియు ప్రజలే అనే విషయాన్ని మర్చిపోకూడదని బాలాజీ అన్నారు.. అభ్యర్థుల ఎంపిక లో ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం ఉండకూడదని వారి స్వార్థ రాజకీయాల కోసం అర్హత కలిగిన అభ్యర్థులను పైకి రాకుండా చేస్తున్నారని బాలాజీ అన్నారు. గతంలో ఎన్టీఆర్ విద్యావంతులకు లాయర్లకు డాక్టర్లకు ఇంజనీర్లకు చట్టసభలలో అవకాశం కల్పించి రాజకీయ పరిస్థితిని ఉన్నతంగా తీసుకొన్న విషయం అందరు ఆదర్శంగా తీసుకోవాలని బాలాజీ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వార్ధ రాజకీయాలు పక్కన పెట్టి, అర్హత గల వారిని అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే పదవికే వన్నె వస్తుందని న్యాయం జరుగుతుందని స్థానిక సంస్థలు అభివృద్ధి చెందుతాయి అని బాలాజీ అన్నారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీ నాయకులకు లంకిశెట్టి మెయిల్స్ ద్వారా తెలియపరిచారు

# గుడివాడ పట్టణంలోని పెద్దఎరుకపాడు ఒడ్రుబజార్లో అట్టహాసంగా శ్రీ గంగనమ్మ జాతర

## జాతరలో ఉత్సాహంగా పాల్గొన్న మాజీ మంత్రి కొడాలి నాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొడాలి నాని జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారి నామస్మరణతో మార్మోగినా ఒడ్రుబజార్ ప్రాంతం





**గుడివాడ బ్యూరో చీఫ్ ఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** గుడివాడ పట్టణంలోని పెద్దఎరుకపాడు ఒడ్రుబజార్లో అట్టహాసంగా నిర్వహించిన శ్రీ గంగనమ్మ జాతరలో రాష్ట్ర మాజీ మంత్రి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతర వేడుకల్లో భాగంగా కొడాలి నాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు.సాంప్రదాయ బద్ధంగా సాగిన ఈ జాతరలో కొడాలి నాని ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఉత్సాహంగా గడపడంతో స్థానికంగా సందడి నెలకొంది. రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం,రైతులు,ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.అనంతరం జాతర కమిటీ సభ్యులు కొడాలి నానికి తీర్థప్రసాదాలు అందజేశారు.జాతర మహోత్సవం సందర్భంగా ఒడ్రుబజార్ ప్రాంతం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను,అడప పండు,బత్తుల దుర్గారావు,బత్తుల నాగరాజు,ఓర్సు రాములు,బత్తుల వెంకన్న ,బత్తుల బాలాజీ,బత్తుల తిరుపతి రావు,బత్తుల వేంకటేశ్వర రావు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు,భక్తులు,మహిళలు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు

# పీసీబీపై ఇమ్రాన్ ఖాన్ కుమారుల తీవ్ర విమర్శలు.. లార్డ్స్ టెస్టు వివాదంపై ఫైర్

పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ దిగ్గజం ఇమ్రాన్ ఖాన్ కుమారులు సులేమాన్, ఖాసిం.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల ఇంగ్లండ్తో జరిగిన లార్డ్స్ టెస్టు సందర్భంగా పీసీబీ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ, వారు తమను తాము ఫూల్స్గా మార్చుకున్నారని ఘాటుగా విమర్శించారు. ఇంగ్లండ్తో జరిగిన రెండో టెస్టు మొదటి రోజు, స్కై స్పోర్ట్స్ ఛానెల్లో ఇమ్రాన్ కుమారులు సులేమాన్, ఖాసింల ఇంటర్వ్యూ ప్రసారమైంది. మాజీ ఇంగ్లండ్ కెప్టెన్ మైఖేల్ అథర్టన్ నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలో, వారు జైల్లో ఉన్న తమ తండ్రి క్షీణిస్తున్న ఆరోగ్యం, జైలు పరిస్థితులపై మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ ప్రసారాన్ని నిలిపివేయకపోతే లంచ్ విరామం తర్వాత బరిలోకి దిగబోమని పీసీబీ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ వివాదంపైనే ఇమ్రాన్ కుమారులు స్పందించారు."వారు (పీసీబీ) తమను తాము పూర్తిగా ఫూల్స్గా మార్చుకున్నారు" అని ఖాసిం వ్యాఖ్యానించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ప్రకృతి ఆధారిత ఉత్పత్తులకు వేదికగా'

## ముసాఫిబ్రల్ ఆధ్వర్యంలో నేచర్లింక్ స్టోర్ ప్రారంభం





**విజయవాడ బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6: నంది పత్రిక** ప్రకృతి అనుకూలమైన, పర్యావరణ హితమైన ఉత్పత్తులను ప్రజలకు అందించడంతో పాటు గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో ముసాఫిబ్రల్ (వీబయిుటఱఎతీుశ్రీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'చీఫ్‌బతీవశ్రీఱఅన "శీబతీ చీఫ్‌బతీుశ్రీ ాఱటవర్ఎశ్రీవ ఱవర్ఱఅఫ్ఱశీఅ' స్టోర్‌ను విజయవాడలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు , ఏపీ టూరిజం అసిస్టెంట్ డైరెక్టర్ శ నాయుడు , జిల్లా టూరిజం అధికారి డా. కొల్లేటి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై చీఫ్‌బతీవశ్రీఱఅన స్టోర్‌ను ప్రారంభించారు. అలాగే హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన శ్రీధర్ బాబు వెంకట్ రెడ్డి , కృష్ణా హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతి కార్యక్రమంలో పాల్గొని నేచర్లింక్‌కు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముసాఫిబ్రల్ మరియు చీఫ్‌బతీవశ్రీఱఅన వ్యవస్థాపకులు పి. శ్రీనివాసులు, చి. ఆనందకుమారి ప్రకృతి ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమని అన్నారు. ముసాఫిబ్రల్, చీఫ్‌బతీవశ్రీఱఅన అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని, వారి ఉత్పత్తులను జాతీయ స్థాయితో పాటు ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ చేసే దిశగా ప్రోత్సహించేందుకు సహకరిస్తామని తెలిపారు. చీఫ్‌బతీవశ్రీఱఅన ప్రత్యేకతచీఫ్‌బతీవశ్రీఱఅన "శీబతీ చీఫ్‌బతీుశ్రీ ాఱటవర్ఎశ్రీవ ఱవర్ఱఅఫ్ఱశీఅ అనేది ప్రకృతి, సంప్రదాయం, సుస్థిర జీవన విధానాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రత్యేకమైన బ్రాండ్. అరటి, వెదురు, వాటర్ హయసింత్, సిసల్, జనపనార (జూట్), కొబ్బరి వంటి సహజ ఫైబర్లతో తయారు చేసిన హ్యాండ్‌మేడ్ పేపర్, బుట్టలు, బ్యాగులు, మ్యాట్స్, రోప్స్, హ్యాండీక్రాఫ్ట్స్, గృహోపకరణాలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు మరియు పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయ ఉత్పత్తులు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ప్రకృతి వనరులను వృథా చేయకుండా వాటిని విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడం చీఫ్‌బతీవశ్రీఱఅన ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా అరటి పంటలో మిగిలిపోయే కాండం, వ్యర్థ పదార్థాల నుంచి ఫైబర్‌ను సేకరించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా రైతులకు, గ్రామీణ మహిళలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోంది. ముసాఫిబ్రల్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సహజ ఫైబర్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో శిక్షణ అందిస్తూ, వారి నైపుణ్యాలను ఉపాధి అవకాశాలుగా మార్చేందుకు కృషి చేస్తోంది.

ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారతతో పాటు స్థానిక వనరులు స్థానిక నైపుణ్యాలు ప్రపంచ మార్కెట్ అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో చీఫ్‌బతీవశ్రీఱఅన ఉత్పత్తులను మరింత విస్తృతంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, భారతీయ సహజ ఫైబర్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ వ్యవస్థాపకులు తెలిపారు. "ప్రకృతితో అనుసంధానండ సంప్రదాయంతో సృష్టిడ గ్రామీణ మహిళలతో సాధికారతడ ప్రపంచ మార్కెట్‌కు సహజ ఉత్పత్తులు" అనే ఆలోచనతో చీఫ్‌బతీవశ్రీఱఅన ముందుకు సాగుతోంది.

# గ్యాస్ ప్రమాద బాధితురాలికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బాసట

**సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం:**

**బాధితురాలికి ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**





**నెల్లూరు బ్యూరో చీఫ్ సెప్టెంబర్ 6 నంది పత్రిక** అల్లూరు మండలం, పురిణి పంచాయతీ పరిధిలోని తుఫాన్ నగర్‌లో ఇటీవల అల్లపాక నిర్మల నివాసంలో గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదివారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి ప్రమాద స్థలానికి చేరుకుని, కాలిపోయిన ఇంటిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "బాధిత కుటుంబానికి ప్రభుత్వం మరియు పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటాం" అని హామీ ఇచ్చారు. అనంతరం, నిర్మల వెంటనే ఇల్లు నిర్మించుకోవడానికి సహాయపడేలా వారికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట అల్లూరు మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# గణనాథులను భద్రపరచుకునేందుకు ప్రత్యేక ప్రదేశాలు

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**నీటి కొరత దృష్ట్యా చిన్న విగ్రహాలతోనే**

**వినాయక చవితి నిర్వహించుకోవాలి**

**పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేయకుండా వచ్చే**

**ఏడాదికి భద్రపరచుకోవాలి**



**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత తగ్గిపోయిన నేపథ్యంలో ఈ ఏడాది వినాయక చవితి వేడుకలను చిన్న విగ్రహాలతో నిర్వహించుకుని, నీటిని పొదుపు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు విజ్ఞప్తి చేశారు. భక్తులు పెద్ద విగ్రహాలను భద్రపరచుకునేందుకు ఆదివారం సుంకేసుల రోడ్డులో రైల్వే ట్రాక్ పక్కన, ఎంఆర్‌సి ఫంక్షన్ హాల్ పక్కన, వెంకటరమణ కాలనీలో టూరిస్ట్ హోటల్ వెనుక ఉన్న ఖాళీ మైదానాలు, ఏ.క్యాంపు, జొహరాపురం ప్రాంతాల్లోని పలు మైదానాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సుంకేసుల జలాశయంలో నీటి నిల్వలు పూర్తిస్థాయిలో తగ్గిపోయిన నేపథ్యంలో ప్రస్తుతం నగర ప్రజల తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపడా నీటిని వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నిమజ్జన కార్యక్రమాలకు పెద్ద మొత్తంలో నీటిని వినియోగించడం సాధ్యం కాదన్నారు. అందువల్ల గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు గరిష్ఠంగా 1 నుంచి 1.5 అడుగుల పరిమాణంలో ఉండే చిన్న వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న విగ్రహాలను బకెట్లు, టబ్బుల్లో నిమజ్జనం చేసుకునేలా ఎంపిక చేసుకోవాలని కోరారు. పెద్ద విగ్రహాలకు కొత్తగా ఆర్డర్లు ఇవ్వవద్దని, ఇప్పటికే ఆర్డర్లు ఇచ్చిన వారు వాటిని రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పెద్ద విగ్రహాలు తయారై వచ్చిన వారు వాటిని నిమజ్జనం చేయకుండా భద్రపరిచి వచ్చే ఏడాది వినాయక చవితి వేడుకల్లో వినియోగించుకునేలా సహకరించాలని కమిషనర్ కోరారు. ఇందుకోసం నగరంలో ఐదు మైదానాలను గుర్తించి, పెద్ద విగ్రహాలను భద్రపరచుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి టి.జి. భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచనలు, నిర్ణయాలకు అనుగుణంగా తాగునీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ప్రస్తుత నీటి పరిస్థితులను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని, భక్తిని కొనసాగిస్తూనే నీటిని పొదుపు చేసే విధంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగా హెచ్ టీ టీ పి యస్ ://మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# రాష్ట్రంలో ఏలెనినో ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను కార్మికులను మత్స్యకారులను చేతివృత్తిదారులను ఆదుకోండి చేతి వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామాంజనేయులు

**కర్నూల్ సిటీ నంది పత్రిక** రాష్ట్రంలో ఎలినినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితుల నుండి రైతాంగాన్ని,వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, చేతి వృత్తి దారుల ను ఆదుకోవాలని,తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి కరువు సహాయ చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11వ తేదీన అన్ని మండల రెవెన్యూ కేంద్రాల వద్ద జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథ్ లు పిలుపునిచ్చారు. 06- 09- 2026న కర్నూలు నగరంలో చంద్ర రాజేశ్వరరావు భవన్ నందు జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర సమితిల పిలుపుమేరకు జరుగుతున్న ఆ ఆందోళన ప్రధానంగా వెళ్లిన ఎలినినో ప్రభావం వల్ల ఈసారి రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితుల వల్ల 643 మండలాల్లో లోటు వర్షపాతం నమోదయింది. రాష్ట్రంలో 98 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కావాల్సి ఉండగా వర్షాభావ పరిస్థితుల కారణంగా 34 లక్షల ఎకరాలకు మించి పంటలు వేయలేని పరిస్థితి ఏర్పడిందని వేసిన పత్తి పంట ఎదుగుదల లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,వేరుశనగ సాగు భారీ తగ్గిందని ఇప్పటికే వేసిన పంటలు కూడా ఎండు ముఖం పడుతున్నాయని పేర్కొన్నారు. ఇతర పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 లక్షల ఎకరాల్లో సాగు కావలసిన వరి పంటలో సగానికి పైగా సాగు కాలేదని సాగుచేసిన వరి పంట కూడా పూర్తిగా కనిపించడం లేదని రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరువు తీవ్రత పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. అందుకే తక్షణమే రైతులను ఆదుకోవాలని వర్షావంతో నష్టపోయిన రైతుల పంటల వారిగా ఇన్పుట్ సబ్సిడీ అందించాలని,ఖరీఫ్ లో రైతులు తీసుకున్న పంట రుణాలను రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంటలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట్ల నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పశువుల కు మేత లేక అల్లాడుతున్న పశు సంపదను కాపాడేందుకు ఉచితంగా ప్రభుత్వమే పశుగ్రాసం అందించాలని,పశువులను కాపాడేందుకు మొబైల్ వెటర్నరీ వాహనాల ద్వారా వైద్య సేవలు అందించాలని, గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించాలని,రైతులకు, కౌలు రైతులకు,వ్యవసాయ కార్మికులకు చేతి వృత్తి దారులకు నెలకు 10వేల రూపాయల కరువు భృతి చెల్లించాలని,కరువు పరిస్థితుల దృష్టిలో ఉంచుకొని గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చేతి వృత్తి దారులకు తక్షణమే ఉపశమనం కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి విబిజి రామ్ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ షాప్ ల ద్వారా బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకులను ఉచితంగా అందించాలని, వర్షాభావం కారణంగా గొర్రెలకు,మేకలకు మేత దొరకక బక్క చిక్కిపోతున్నాయని అటవీ ప్రాంతాల్లో గొర్రెల మేకలు మేపుకునేందుకు అనుమతించాలని, అన్ని ప్రాంతాల్లో నీటి తొట్ల ను నిర్మించి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. నదుల్లో రిజర్వాయర్లు లో నీరు లేకపోవడంతో చెరువులు అడుగంటుతున్నాయని, దీంతో మత్స్య సంపద తీవ్రంగా దెబ్బతిని మత్స్యకారులు ఉపాధి కోల్పోతున్నారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు వారికి నెలకు పదివేల ఉపాధి మృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాభా వ పరిస్థితుల్లో రైతులు,గ్రామీణ పేదలు, చేతి వృత్తి దారుల కొనుగోలు శక్తి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బ్యాంకుల ద్వారా రైతులు, చేతి వృత్తి దారులు తీసుకున్న రుణాలన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర సమితి ల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ధర్నాలలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మహేష్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర సమితి సభ్యులు రాములు పాల్గొన్నారు.



# ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

**కర్నూలు ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూల్ సిటీ నందిపత్రిక** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొత్త ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని కర్నూలు అసెంబ్లీ ఓటరు నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు బిఎల్వోలను ఆదేశించారు. ఆదివారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల్లో 'స్పెషల్ క్యాంపెయిన్ డే' కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాల్లో మార్పులు, సవరణలు, అనర్హుల పేర్ల తొలగింపు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ గడువును ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే ఉన్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం-6, ఓటరు జాబితాలో అనర్హుల పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం-7, ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర వివరాల్లో మార్పులు, సవరణలు లేదా నివాస మార్పు కోసం ఫారం-8ను వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్ధారించుకునేలా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలని, అవసరమైన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఈఆర్వో చల్లా ఓబులేసు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి పాల్గొన్నారు.



# చిన్న వయసులోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా కృషి చేయాలని పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి అన్నారు. ఆదివారం తమ సొంత గ్రామం లో విద్యను అభ్యసించిన ప్రభుత్వ హై స్కూల్ పాఠశాల రాజన్న సిరిసిల్ల జిల్లా గర్జనపల్లి విద్యార్థుల కోరిక మేరకు పెద్దపల్లి జిల్లాలో విధులు నిర్వహిస్తున్న రామ్ రెడ్డి జిల్లా పరిధిలోని పాలు ప్రాంతాలను సందర్శించేందుకు విద్యార్థులను విహారయాత్రకు తీసుకువచ్చారు. ముందుగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో విద్యార్థులకు ఓపన్ హౌస్ పై సీఐ పొన్నమనేని రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై మల్లేష్, సుల్తానాబాద్ అదనపు ఎస్సై అశోక్ రెడ్డి లు విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఉన్న ఫిర్యాదులు రిసెప్షన్ కౌంటర్, రైటర్ రూమ్, సీఐ విధులు నిర్వహించే ఛాంబర్ తో పాటు ఎస్సై విధులు నిర్వహించే ఛాంబర్ పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశాలను విద్యార్థులకు చూపిస్తూ క్షుణ్ణంగా వివరించారు. అనంతరం నిందితులను ఉంచే గదుల తో పాటు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను విద్యార్థులకు చూపిస్తూ వివరించారు. అనంతరం డిసిపి భూక్య రామ్ రెడ్డి విద్యార్థులను పోలీస్ స్టేషన్ లో చూసిన వాటిపై అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు వివిధ ప్రశ్నలు వేయగా వాటికి సమాధానాలు ఇచ్చారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ, తమ సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాల



విద్యార్థులకు తమ పరిధిలోని వివిధ ప్రాంతాలపై అవగాహన కల్పించి డీసీపీ భూమా నాయక్ భూక్య సామాజిక సేవ సంస్థ శ్రీ సీతారాం నాయక్ తండ గర్జనపల్లి అధ్యక్షురాలు విజయ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని విద్యార్థులు చిన్నతనం నుండి లక్ష్యాన్ని ఎంచుకొని దానిని చేరుకునేలా విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చట్టాలు న్యాయాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు తమ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయం, డిసిపి కార్యాలయం ఎన్టిపిసి లను సందర్శించడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలుగుల దాత' పూదరి దత్తాగౌడ్ కు ఘన సత్కారం

మానవత్వమే పరమావధిగా,పేద ప్రజల కళ్లల్లో ఆనంద వెలుగులు నింపడమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ పూదరి దత్తాగౌడ్ ను అత్యుత్తమ పురస్కారం వరించింది.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ చూపునిచ్చిన ఆయన అసమాన సామాజిక సేవలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి ఆయనకు ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్' అవార్డును ప్రకటించింది.ఆదివారం రామగుండంలోని ఆర్.ఆర్ గార్డెన్స్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన




అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి,అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ, ఆపన్నులకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తనదైన చెరగని ముద్ర వేసిన దత్తాగౌడ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ పురస్కారం ఆయన సుదీర్ఘ సేవా ప్రస్థానానికి దక్కిన తగిన గుర్తింపు అని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో లయన్స్ ప్రముఖులు సింహారాజు కోదండరాములు,దీపక్ భట్టాచార్య,మోర భద్రేశం, ఊదరి చంద్రమోహన్, కట్కూరి సత్యనారాయణ, బుద్దార్తి సతీష్ కుమార్, వంగల రవీందర్ తదితరులు పాల్గొని దత్తాగౌడ్‌కు హృదయపూర్వక సేవాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఇనగాల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు





జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను ఆత్మకూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టి ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలు, నిరుపేద కుటుంబాలకు వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి, రేవూరి జయపాల్ రెడ్డి, చింతపట్ల కిరణ్, మార్క రజనీకార్, కక్కెర్ల రాజు,పరికరాల వాసు, ఉడుత మహేందర్, మనగాని సాంబమూర్తి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని ఇనగాల వెంకటరామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఇనగాల వెంకటరామిరెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు.

పేదలకు వస్త్రాల పంపిణీ, అన్నదానం వంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలి

పద్మశాలి యువత రాజకీయాలలో రాణించాలని పెద్దపల్లి పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేర్గు యాదగిరి, ప్రధాన కార్యదర్శి బోట్ల సాగర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి పట్టణ పద్మశాలి సంఘం కమ్యూనిటీ స్థలంలో సమావేశమూ ఏర్పాటు చేయగా జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు కొలిపాక సత్తయ్య, పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చిప్ప భాస్కర్, స్వతంత్ర కుమార్, వడ్డేపల్లి నరేందర్ సమక్షంలో పెద్దపల్లి పట్టణ యువజన కమిటీ సమావేశం నిర్వహించి పెద్దపల్లి పట్టణ నూతన కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం ఆధ్వర్యంలో యువత అందరూ కలిసి ముక్తకంఠంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ యువజన సంఘం అధ్యక్షుడిగా పులి రాజు, ప్రధాన కార్యదర్శిగా మోర హరేందర్, ఉపాధ్యక్షులుగా ఆల్లె శివకుమార్, గుండేటి గణేష్, చిప్ప నరసయ్య, మెరుగు నరేష్ , బంక రాజేష్, కోశాధికారిగా గుండేటి అరుణ్, కార్యదర్శిగా గాదాసు మధుకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వేముల సందీప్, అడిచర్ల ఆంజనేయులు, మిట్టపల్లి అభిషేక్, కార్య వర్గ సభ్యులనులను యువత అందరు కలిసి ఏకాథాటిపై ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన



టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం మూడేళ్లు అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం పద్మశాలి కమ్యూనిటీని పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పెద్దపల్లి పద్మశాలి కమ్యూనిటీ కి ఇంతవరకు స్థలాన్ని కేటాయించలేదని పేర్కొన్నారు. ఎన్నికలలో హామీలు ఇచ్చి అనంతరం హామీలను తుంగలో తొక్కడవే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటై మూడేళ్లు గడిచిన నియోజకవర్గంలో పద్మశాలి కమ్యూనిటీకి చేసిందేమీ లేదన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీల అభ్యున్నతికి అభివృద్ధికి పాటుపడే నాయకులకు మద్దతు తెలుపుతామన్నారు. ప్రభుత్వం 52 సంవత్సరాలు నిండిన ప్రతి పద్మశాలి వ్యక్తికి ఏలాంటి నిబంధనలు లేకుండా చేనేత పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్నుకోబడిన నూతన కమిటీని యువ జన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం, యువజన సంఘం, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## పెద్దూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026



ఎంపీహెచ్ఎస్ (MPHS) పెద్దూర్ పాఠశాలలో సేవలందిస్తున్న శ్రీమతి చక్రవర్తుల రమాదేవి ప్రతిష్ఠాత్మకమైన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2026ను అందుకున్నారు విద్యార్థుల అభ్యున్నతికి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఆమె అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలకు గాను ఈ గౌరవం దక్కింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా విద్యాధికారి శ్రీరాం మొండయ్య, ప్రజాప్రతినిధులు మరియు డీఈవో సిబ్బంది సమక్షంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఒక ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన కృషికి ఈ అవార్డు లభించడం పెద్దూర్ పాఠశాలతో పాటు స్థానికంగా ఎంతో గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆమె సేవలు మరెందరో విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలని, మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## పాపన్నపేటలో ప్రభుత్వ పాఠశాలకు భూమి పూజ



రాష్ట్రపతి అవార్డు గ్రహీత కీర్తిశేషులు మన్నే శ్వరయ్య,మన్నే శాంతమ్మ గార్ల జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ ఉపేందర్ మన్నె కోడలు వందన మన్నె ఆర్థిక సహకారంతో నిర్మితమవుతున్న మెదక్ జిల్లా,పాపన్నపేట ప్రభుత్వ పాఠశాలకు ఆదివారం రోజు భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగం పేట్ నరేందర్ గౌడ్, మల్లశీపేట మాజీ సర్పంచ్ బాపురెడ్డి, ఉపసర్పంచ్ సద్దాం, మాజీ ఉపసర్పంచ్ ఖలీమ్, పాఠశాల చైర్మన్ శ్రీరాం భవాని,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, సిబ్బంది, నాల్గవ తరగతి ఉద్యోగులు ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు జయవర్ధన్, శ్రీమన్నె ఈశ్వరయ్య, మన్నె శాంతమ్మ ట్రస్ట్ సభ్యులు కైలాస రాజేశ్వర్ గుప్త,నాయకులు సుంకరి కిష్టయ్య ,ముశెట్టి కిష్టయ్య పూర్వ అధ్యాపకులు టప్ప రాములు గ్రామ ప్రజలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## దరూర్ ఇంటి దొంగతనం కేసు నమోదు దర్యాప్తు ముమ్మరం



జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధరూర్ గ్రామానికి చెందిన నాగిశెట్టి రేవతి భర్త భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంటి దొంగతనం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఫిర్యాదుదారు రేవతి తన కుమారుడు విష్ణురాఘవ్ తల్లి చేని వెంకవ్వతో కలిసి ధరూర్ గ్రామంలో నివసిస్తున్నారు. రేవతి ఇటిక్యాల గ్రామంలోని బంధువుల దినకర్మకు వెల్లింది ఆమె కుమారుడు విష్ణురాఘవ్ నేరెళ్ల గ్రామం వివాహనికి వెళ్లారు. అనంతరం రేవతి తల్లి చేని వెంకవ్వ ఇంటికి తాళం వేసి ఇటిక్యాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉండటంతో పాటు ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లో పరిశీలించగా సుమారు 6 గ్రాముల బంగారు చెవి కమ్మలు, సుమారు 3 గ్రాముల బంగారు ఉంగరాలు, సుమారు ఒక తులం వెండి బ్రాస్లెట్, రియల్ మీ సి 51 సెల్‌ఫోన్ గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించి డాగ్స్ స్క్వాడ్ తో సహా నేర స్థలాన్ని సందర్శించి నిందితులను గుర్తించి పట్టుకునేందుకు దర్యాప్తు చేస్తున్నారు. ఇంటికి తాళం వేసి బయటకు వెల్లె సమయంలో విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండ జాగ్రత్తలు తీసుకోవాలని పొరుగు వారికి సమాచారం ఇవ్వాలని వీలైన చోట్ల సీసీటీవీ కెమెరాలు నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై ఉమాసాగర్ తెలిపారు.

## ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలలో అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ సర్పంచ్ల సంక్షేమ సంఘం కార్యదర్శి కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ లో పల్లి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం సంగమేశ్వర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందజేసిన గ్యారంటీ కార్డులు ప్రదర్శిస్తూ 420 గ్యారంటీలని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడమే కానీ ఇచ్చిన ఆమెను చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగట్టు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి జన్మదిన వేడుకలు



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు, మండల రజక సంఘం అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండలాధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో నిరసన చేపట్టాయి. మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. అనంతరం రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, మార్కెట్ చైర్మన్లు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెంగళూరులో వర్జిన్ అట్లాంటిక్ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్..

బెంగళూరు నుంచి లండన్ వెళ్లాల్సిన వర్జిన్ అట్లాంటిక్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనక్కి తిరిగి వచ్చింది. సుమారు 270 మంది ప్రయాణికులతో ఉన్న ఈ విమానం ఆదివారం ఉదయం కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయ్యింది. ప్రయాణికులు, సిబ్బంది అంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, వర్జిన్ అట్లాంటిక్ విమానానికి చెందిన ఖూ317 సర్వీస్, బోయింగ్ 787-9 విమానం, ఈరోజు ఉదయం 8:20 గంటలకు కెంపెగౌడ విమానాశ్రయం టెర్మినల్ 2 నుంచి లండన్ హీత్రూకు బయలుదేరింది. అయితే, టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానంలో సాంకేతిక సమస్యను పైలట్లు గుర్తించారు. దీంతో, లండన్ ప్రయాణాన్ని కొనసాగించకుండా, ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని వెనక్కి మళ్లించాలని నిర్ణయించారు. బెంగళూరు విమానాశ్రయానికి తిరిగి వచ్చే ముందు, విమానాన్ని సుమారు అరగంటకు పైగా తుమకూరు సమీపంలోని గగనతలంలో చక్కర్లు కొట్టించారు. అనంతరం, కెంపెగౌడ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానాశ్రయ నిర్వాహక సంస్థ అయిన బెంగళూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (దీఞూ) ప్రయాణికులందరూ క్షేమంగా ఉన్నట్లు ధ్రువీకరించింది. ఈ ఘటనపై వర్జిన్ అట్లాంటిక్ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది.

# చింతగుట్టలో వెలుగులోకి ఆసక్తికరమైన ఆనవాళ్లు






సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి, భాషగూడెం, కోనాయిపల్లి, కొండపాక మండలం బందారం శివారులో తిమ్మాయిపల్లి పంచాయతీ పరిధిలో అంజనాద్రిలోని శ్రీ చింతగుట్ట గరుడాంజనేయ క్షేత్రం మరోసారి చర్చనీయాంశంగా మారింది. క్షేత్రంలో వెలుగులోకి వచ్చిన కొన్ని ఆసక్తికరమైన ఆనవాళ్లు భక్తుల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి. అవి శ్రీరాముడు,లక్ష్మణుడి సంచారానికి సంబంధించినవిగా భావిస్తున్నట్లు వేద పండితులు తెలిపారు.అయితే వాటి చారిత్రక ప్రామాణికతను నిర్ధారించాల్సి ఉంది. పురావస్తు నిపుణులతో శాస్త్రీయంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

**ఆసక్తి రేపుతున్న ఆనవాళ్లు**

యాగ కార్యక్రమాల సందర్భంగా క్షేత్రంలోని పురాతన విశేషాలను పరిశీలించారు. ఈ క్రమంలో కొన్ని ప్రత్యేకమైన ఆనవాళ్లు కనిపించినట్లు వేద పండితుడు సాయి గణేష్ శర్మ అవధాని తెలిపారు.ఎస్థానికంగా కొనసాగుతున్న విశ్వాసాలు కూడా ఈ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఆపాదిస్తున్నాయి. చింత గుట్ట ప్రాంతానికి ఉన్న పురాతన నేపథ్యం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రామాయణ కాలంలో శ్రీరాముడు, లక్ష్మణుడు ఈ ప్రాంతంలో సంచరించారని స్థానికులు విశ్వసిస్తున్నారు. తాజాగా గుర్తించిన ఆనవాళ్లతో ఈ నమ్మకానికి మరింత ప్రాచుర్యం లభిస్తోంది. అయితే విశ్వాసం వేరు చారిత్రక ఆధారం వేరు. అందువల్ల ఆనవాళ్లపై శాస్త్రీయ పరిశోధన అవసరమని భక్తులు పేర్కొంటున్నారు.

**నాలుగో రోజు వైభవంగా యాగం**

చింతగుట్ట క్షేత్రంలో నిర్వహిస్తున్న అహోరాత్ర సర్వసూక్త--గరుడ మహామన్యుసూక్త యాగం నాలుగో రోజుకు చేరింది. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు జరిగాయి. శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రాల ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. హోమాగ్నుల వెలుగులతో క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సర్వసూక్త పారాయణం చేశారు. గరుడ మహామన్యుసూక్త పారాయణం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక ఆరాధనలు చేపట్టారు. యాగాన్ని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**నేడు మహా పూర్ణాహుతి**

ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న యాగం సెప్టెంబర్ 7 వ తేదీన ముగియనుంది. చివరి రోజు మహా పూర్ణాహుతి నిర్వహించనున్నారు. అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని చేపట్టేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. పూర్ణాహుతికి ముందు ప్రత్యేక పూజలు జరుగుతాయి. హోమాలు, వేద పారాయణాలు కొనసాగుతాయి. అనంతరం శాస్త్రోక్తంగా మహా పూర్ణాహుతి నిర్వహిస్తారు. భారీ



సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. యాగం చివరి రోజు జరిగే మహా పూర్ణాహుతికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆలయ ధర్మకర్త నర్మద రవీంద్ర ప్రసాద్ దంపతులు



పిలుపునిచ్చారు. చింత గుట్ట క్షేత్ర ఆధ్యాత్మిక విశేషాలను తెలుసుకోవాలని కోరా రు. మహా పూర్ణాహుతిని దర్శించాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

**చరిత్రపై పెరుగుతున్న ఆసక్తి**

చింత గుట్ట గరుడాంజనేయ క్షేత్రానికి పురాతన నేపథ్యం ఉందని స్థానికులు చెబుతున్నారు. క్షేత్రానికి సంబంధించి అనేక ఆధ్యాత్మిక విశేషాలు ప్రచారంలో ఉన్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఆనవాళ్లు ఈ చర్చకు మరింత ఊతమిస్తున్నాయి. ఆనవాళ్లపై పూర్తి స్థాయిలో పరిశోధన జరగాలని భక్తులు కోరుతున్నారు.పురావస్తు నిపుణులు పరిశీలించాలని సూచిస్తున్నారు. క్షేత్ర చరిత్రను వెలుగులోకి తేవాలని కోరుతున్నారు. క్షేత్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆధ్యాత్మికతకు నిలయంగా ఉన్న చింతగుట్ట..ఇప్పుడు పురాతన ఆనవాళ్లతో మరింత ఆసక్తిని రేపుతోంది.

# సిరిసిల్ల.. సిద్దిపేట.. ప్రత్యర్థుల గడపలోనే రేవంత్ పొలిటికల్ పోరు! కేటీఆర్ ..హరీష్ రావు..

సెప్టెంబర్ చివరి వారంలో సిరిసిల్ల సభ ద్వారా రాజకీయ సమరానికి మళ్లీ తెర.! నకిరేకల్ బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ తెలంగాణ రాజకీయ రంగంలో తీవ్ర దుమారం రేపుతోంది. ప్రతిపక్ష దీ=ూ నాయకుల విమర్శలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఆయన, ఈ నెల చివరి నాటికి దీ=ూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సొంత నియోజకవర్గమైన సిరిసిల్లకు వస్తున్నానని, రాజకీయంగా అన్ని విషయాలనూ అక్కడే తేల్చుకుందామని బహిరంగంగా ప్రకటించడం గమనార్హం. కేవలం సిరిసిల్లతోనే ఆగకుండా, ఆ తర్వాత సిద్దిపేటలోనూ సభ ఏర్పాటు చేసి BRS బలాన్ని తుత్తునియలు చేస్తామని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం వెనుక పక్కా వ్యూహాత్మక చదరంగం దాగి ఉంది. గత పదేళ్లుగా దీ=ూ పార్టీకి ప్రధాన కోటలుగా మారిన సిరిసిల్ల (కేటీఆర్), సిద్దిపేట (హరీష్ రావు) నియోజకవర్గాల్లో నేరుగా



తొడగొట్టడం ద్వారా ప్రత్యర్థి పార్టీ అత్యున్నత నాయకత్వంలో ఆందోళన రేకెత్తించడమే కాకుండా, వారిని సొంత క్షేత్రాల పరిరక్షణలోనే బిజీగా ఉంచాలనేది కాంగ్రెస్ ప్రధాన ప్రణాళికగా కనిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాటి నుంచి BRS నేతలు రోజువారీగా చేస్తున్న తీవ్ర విమర్శలను కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం చేయకుండా, నేరుగా వారి స్థానాలకే వెళ్లి ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం ద్వారా కాంగ్రెస్ శ్రేణులలో అత్యున్నత ఉత్సాహాన్ని నింపవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ముఖ్యంగా కేటీఆర్, హరీష్ రావుల రాజకీయ వైఖరిని, అసెంబ్లీ సభలలో వారి ప్రతిస్పందనను ప్రశ్నిస్తూనే, ఆ స్థానాల్లో స్వయంగా సీఎం పర్యటించి సంక్షేమ పథకాల విస్తరణ మరియు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. దీని ద్వారా ఉమ్మడి కరీంనగర్, మెదక్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలమైన పునాదులను ఏర్పాటు చేసుకోవడం, అదే సమయంలో BRS పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంక్‌గా ఉన్న స్థానాల్లో గులాబీ జెండా బలాన్ని దెబ్బతీయడం రేవంత్ రెడ్డి అసలు నమూనా. సెప్టెంబర్ ఆఖరున సిరిసిల్ల వేదికగా జరగబోయే ఈ బహిరంగ సభ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనానికి తెరలేపడం ఖాయంగా కనిపిస్తోంది.!

# కోట్ర గ్రామంలో పోచమ్మ--పోతురాజు బోనాలు

వెల్దండ మండలం కోట్ర గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి, పోతురాజు బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలను ఎత్తుకుని డప్పు వాయిద్యాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. బోనాల ఉత్సవాల్లో పోతురాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది పోతురాజు వేషధారణతో ముస్తాబు చేశారు డప్పు చప్పుళ్లతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పోతురాజు నిర్వాకులు బాదే పల్లి సాయిలు గౌడ్ , గ్రామ సర్పంచ్ శారద చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ ఉపసర్పంచ్ అన్నమ్మ రాములు, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు,.



## బాధిత కుటుంబానికి అండగా మా ఫౌండేషన్



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం సోమారం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఇల్లు అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్' అండగా నిలిచింది. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి మా ఫౌండేషన్ తొర్రూరు సభ్యులు 25 కేజీల బియ్యం, కూరగాయలు, పప్పులు, ఉప్పుతో పాటు బట్టలు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మా ఫౌండేషన్ ఫౌండర్ పస్తం కృష్ణ మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం మానవీయ బాధ్యతని, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి ప్రాథమిక అవసరాల కోసం ఈ సహాయం అందించామని తెలిపారు. బాధితులకు సహాయం చేసేందుకు దాతలు కూడా ముందుకు రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 'మా ఫౌండేషన్' ప్రతినిధులు, సభ్యులు మరియు మేరా తొర్రూరు ఇంస్టాగ్రామ్ మస్తాన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ నిరసనలు హాస్యాస్పదం



కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్మరించి ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేస్తూ ర్యాలీలు, నిరసనలు చేపట్టడం హాస్యాస్పద ంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయ కుడు, వెంకటాపూర్ గ్రామ ఉప సర్పంచి నంబు ఇస్తారి విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికార ంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసా, రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇండ్ల వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిచి బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఇస్తారి మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పాలనలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతోనే ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని అన్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవా లని ఆయన బిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించారు.

## నోటీసు ఫారాల స్పెషల్ క్యాంప్



మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద ఆదివారం ఎస్ఐఆర్ నోటీసు ఫారాల ప్రత్యేక క్యాంప్‌ను రెవెన్యూ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు (బీఎల్‌వో)లు నిర్వహించారు.గత నెల లో ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి చేసి ప్రజలు అధికారులకు అందజేశారు. పరిశీలనలో తప్పులు, పొరపాట్లు ఉన్నట్లు గుర్తించిన వారికి ఇటీవల అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నోటీసులు అందుకున్న ప్రజలకు అవసరమైన వివరాలు తెలియజేసి, ఫారాల్లోని లోపాలను సరిచేసేందుకు ప్రత్యేక క్యాంప్ నిర్వహించినట్లు రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ బాల కిషన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవడానికి 6 ఫారం నింపాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఫారం 7,తొలగించుట, ఫారం 8 లో తప్పులు,చిరునామా ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవో నర్సయ్య, బూత్ లెవెల్ అధికారులు విజయ, చిన్న బాయ్, విజయ లక్ష్మి లు పాల్గొన్నారు.

## 42వ రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం'..

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగుతోంది. 42వ రోజుకు చేరుకున్న ఈ కార్యక్రమం ద్వారా టీడీపీ శ్రేణులు ఇప్పటివరకు 1.04 కోట్ల కుటుంబాలను నేరుగా కలిశాయి. కేవలం ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 1,54,454 ఇళ్లను సందర్శించి, ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తాం

ప్రభుత్వ ఉద్యోగులు, వీఆర్ఏల న్యాయబద్ధమైన సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆదివారం టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సంఘం సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం, నూతన పీఆర్సీని అమలు చేయడం, ఉద్యోగుల పదవీ



విరమణ వయసును 60 ఏళ్లకు పెంచడం వంటి డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులను రాష్ట్రానికి బదిలీ చేయాలని, భాషా పండితులు, పీఈటీలు, 398 మంది స్పెషల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయడం, అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులకు గృహ వసతి కల్పించడం, కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం వంటి డిమాండ్లను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వంలో విలీనమైన ఆర్టీసీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయడంతోపాటు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ఉద్యోగులు కోరారు. జోనల్ వ్యవస్థను పునఃపరిశీలించాలని, మహిళా ఉపాధ్యాయ ఉద్యోగినులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్లు 81, 85 ప్రకారం వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వీఆర్ఏ సంఘం ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హామీ ఇచ్చారు.

# పేదల ఇళ్ల కూల్చివేతలపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఈటల

పేదలు, మధ్యతరగతి ప్రజలు ఏళ్ల తరబడి నివసిస్తున్న ఇళ్లను కూల్చివేసే విషయంలో ప్రభుత్వం న్యాయబద్ధంగా వ్యవహరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల కూల్చివేతలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఖరిని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు అండగా బీజేపీ నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పర్యటించారు. గిరినగర్ డివిజన్‌లో గరిగే శేఖర్ ఆధ్వర్యంలో, రంగారెడ్డి నగర్ డివిజన్‌లో రంగా శ్రీనివాస్ గౌడ్, బుర్ర మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో గృహ నివాస యజమానులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ



సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడు తూ.. పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ఇళ్లను కూల్చివేయడం వల్ల వారి జీవన భద్రత ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. పేదల ఇళ్లకు రక్షణ కల్పించే విషయంలో ప్రజలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్‌రెడ్డి, మహంకాళి--సికింద్రాబాద్ జిల్లా ప్రభారీ నందనం దివాకర్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు శేఖర్ యాదవ్, రాజారెడ్డి, సదానందం, శ్యామ్, జూల, సందీప్, నారాయణ్ గౌడ్, రామన్‌తో పాటు బీజేపీ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థలం విషయంలో ఇద్దరిపై కేసు నమోదు

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో సముద్రలింగాపురం గ్రామానికి చెందిన ఎక్కలదేవి మధు, తండ్రి బాలయ్య, వయస్సు 29 సంవత్సరాలు, కులం యాదవ ఎక్కలదేవి మహేష్, తండ్రి బాలయ్య, వయస్సు 32 సంవత్సరాలు, కులం యాదవ అనే ఇద్దరు వ్యక్తులపై రహదారి వినియోగానికి సంబంధించి జరిగిన వివాదాలపై గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేయడం జరిగింది తేదీ 16-07-2026న మధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో, సముద్రలింగాపురం గ్రామం నుండి వాగు వైపు ప్రభుత్వ అనుమతితో వెళ్తున్న ట్రాక్టర్లను పై ఇద్దరు వ్యక్తులు తమ పొలం వద్ద అడ్డగించి, ఇది తమ స్థలమని, తమ పొలం మీదుగా దారి లేదని ట్రాక్టర్ డ్రైవర్లతో గొడవకు దిగారు. ఈ విషయాన్ని ట్రాక్టర్ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లగా, గత కొన్ని సంవత్సరాలుగా అదే మార్గంలో ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నాయని, ట్రాక్టర్లను ఎందుకు



అడ్డుకుంటున్నారని యూనియన్ అధ్యక్షుడు ప్రశ్నించిన సమయంలో, పై ఇద్దరు వ్యక్తులు ఆయనను కులం పేరుతో దూషించి, అసభ్య పదజాలంతో తిట్టి, ఇద్దరూ కలిసి చేతులతో కొట్టినట్లు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేయబడింది తేదీ 17-07-2026న ఉదయం సుమారు 07.30 గంటలకు, ఎక్కలదేవి మహేష్ మధు ఇద్దరూ కలిసి సముద్రలింగాపురం గ్రామం నుండి హనుమాన్ దేవాలయానికి వెళ్లే మట్టి రోడ్డును ట్రాక్టర్ సహాయంతో ధ్వంసం చేసి, ఆ రహదారిని తమ పొలంలో కలుపుకొని, రైతులు, గ్రామస్థులు ట్రాక్టర్ల రాకపోకలను అడ్డుకున్నట్లు, అలాగే రహదారికి స్థలం కావాలంటే తమకు డబ్బులు చెల్లించాలని బెదిరిస్తు గ్రామస్థులను, ట్రాక్టర్ యజమానులను ఆ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలను బెదిరిస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రస్తుతం పై ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకొని చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సముద్రలింగాపురం గ్రామంలో పై వ్యక్తుల వల్ల ఇబ్బందులకు గురైన ఇతర బాధితులు ఎవరైనా ఉంటే, వారు ధైర్యంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదును సమర్పించవచ్చు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాస్తవాలు నిర్ధారణ అయిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చారకొండ మండలంలోని గోకారం గ్రామపంచాయతీకి చెందిన పంజుగుల రాములమ్మ ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత, సింగిల్ విండో చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు పరామర్శించారు. రాములమ్మ మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు మృతురాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 5,000 వేల రూపాయలు



ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజుగుల పరుశరాములు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొండల్ రషీద్, గజ్జె శ్రీను, వెంకటయ్య, శ్రీను, రవి, అల్లాజీ, మహేష్, కరుణాకర్, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, సాదిక్ అలీ, మల్లయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జూపల్లి భాస్కర్ రావు యువసేన అధ్యక్షుడు ఎండీ సిరాజ్, యువసేన సభ్యులు ప్రశాంత్ తదితరులు పాల్గొని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ముఖ్యమంత్రి నకిరేకల్ సభలో మాట్లాడిన మాటలను పూర్తిగా ఖండిస్తున్నాం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్నటి రోజున నకిరేకల్ సభలో మాట్లాడిన మాటలను పూర్తిగా ఖండిస్తున్నాం, సిరిసిల్ల సిద్దిపేట పైన దాడి చేస్తాము అని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలను బిఆర్ఎస్ యువజన పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.

**సిరిసిల్ల సిద్దిపేట అనేది భారతదేశంలో భాగం**

దండయాత్ర చేయడానికి ఇది పాకిస్తాన్ కాదని గుర్తు చేస్తా ఉన్నాం ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి చిల్లర మల్లరా మాటలు ఆ పదవికున్న విలువను తగ్గిస్తుందని గుర్తు ఎరగాలి సిరిసిల్లకు వచ్చే ముందు కొడంగల్ లో రాజీనామా చేసి వస్తే పదేళ్లలో సిరిసిల్లలో చేసినటువంటి అభివృద్ధి సిరిసిల్ల ప్రజలు బిఆర్ఎస్ నాయకులు నీకు దగ్గర ఉండి చూపిస్తారు నూతన కలెక్టరేట్ భవనాలు ఎస్పీ ఆఫీసు మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ అగ్రికల్చర్ కాలేజ్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్లు సిసి రోడ్లు ఏ ఇతర అభివృద్ధి నైనా చూపించడానికి మేము ముందున్నాము మీ 1000 రోజుల పాలలో మీరేం చేశారో ఒక్కటి చూపించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఎడబోయిన రత్నాకర్




చిట్టంపల్లి బిక్షపతి, ఇరిగి సందీప్, ఎగదండి అర్జున్, ఎగదండి రవి, గుండెలి కళ్యాణ్, ఎండి అస్మత్, పంగా బాలకృష్ణ, బండ రాజు, పిట్ల శ్రీధర్, బండి రాజు, శ్రీకాంత్, సుదర్శన్ తో పాటు యువ నాయకులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com